మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 46 గురువారం 17 - 07 - 2025 పేజీలు: 8 వెల: 4

## అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి



3లో..



జంట హత్యల

# కలకలం


- విజయవాడ నగర నడిబొడ్డున ఇద్దరు యువకుల దారుణ హత్య

మన గళం, విజయవాడ : విజయవాడలో జంటహత్యలు కలకలం రేపాయి. నగర నడిబొడ్డున ఇద్దరు యువకులు దారుణ హత్యకు గురయ్యారు. మద్యం మత్తులో ఉన్న 2 లో..

కేంద్ర క్రీడాశాఖ మంత్రితో

# సీఎం చంద్రబాబు సమావేశం

- బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటుకు సహకారం అందించాలని విజ్ఞప్తి



మన గళం, అమరావతి : సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన రెండో రోజు కొనసాగుతుంది. ఇందులో భాగంగా బుధవారం సీఎం చంద్రబాబు కేంద్ర యువజన, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో భేటి అయ్యారు.. ఏపిలో ఖేలో ఇండియా క్రీడల నిర్వహణ, క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిధులు,నేషనల్ వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధి, స్టేడియమ్స్, స్పోర్ట్స్ కాంప్లెక్స్ ల నిర్మాణాలకు సంబంధించి విజ్ఞాపనలు అందజేశారు. అమరావతిలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటుకు సహకారం అందించాలని కేంద్రమంత్రిని కోరారు చంద్రబాబు. అమరావతిలో జాతీయ జల క్రీడల శిక్షణా హబ్ ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందని, కృష్ణా నదీ తీరంలో వాటర్ స్పోర్ట్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు విస్తృత 2 లో..



అగ్రరాజ్యంలో కరోనా

# కలకలం

- అమెరికాలో కరోనా కొత్త వేరియంట్లు
- వేగంగా వ్యాపిస్తున్న వైరస్

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: యావత్ ప్రపంచాన్ని కరోనా మహమ్మారి ఎంతగా వణికించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. లక్షలాది మంది ఈ వైరస్ భూతం బారినపడి ప్రాణాలు కోల్పోయారు. సకాలంలో వ్యాక్సిన్లు రావడంతో ప్రపంచ దేశాలు ఊపిరి పీల్చుకున్నాయి. లేకుంటే 2లో..



ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకునే

# ధోరణిలో చర్చలు

- శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం
- గోదావరి బోర్డు తెలంగాణలో ఏర్పాటు చేసేలా నిర్ణయం

మన గళం, న్యూఢిల్లీ : తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై నిపుణులతో కమిటీ ఏర్పాటు చేస్తామని కేంద్రం జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ స్పష్టం చేశారని ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఈ కమిటీని సోమవారం లోపు ఏర్పాటు చేస్తామన్నారన్నారు. ఈ కమిటీలో కేంద్ర, రాష్ట్రాల నిపుణులు ఉంటారని చెప్పారన్నారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం మంత్రి నిమ్మల రామానాయుడు న్యూఢిల్లీలో విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో



జరిగిందన్నారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు జరిగాయని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.ఆ క్రమంలో శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు, రక్షణ చర్యలపై ఈ సందర్భంగా చర్చించామన్నారు. నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారని పేర్కొన్నారు. కృష్ణా నది బోర్డు అమరావతిలో ఉండేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే గోదావరి బోర్డు తెలంగాణలో ఏర్పాటు చేసేలా నిర్ణయించామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్ట్ మరమ్మతులు చేసేందుకు ఏపీ అంగీకారించిదన్నారు. అలాగే టెలిమెట్రీ ఏర్పాటుకు సైతం అంగీకరించామని మంత్రి నిమ్మల వివరించారు. 2లో..

# క్షమించవద్దు

- కేరళ నర్సు చేతిలో హత్యకు గురైన యెమెన్ వ్యక్తి సోదరుడు



మన గళం, న్యూఢిల్లీ : 2017లో కేరళ నర్సు నిమిష ప్రియ చేతిలో హత్యకు గురైన యజమాని తలాల్ అబ్డో మెహదీ సోదరుడు అబ్దేల్‌ఫట్టా మెహదీ, ఈ నేరానికి క్షమాపణ ఉండదని నొక్కి చెప్పారు. నిమిష ప్రియను ఉరితీయాలని ఆయన అన్నారు. దోషిగా తేలిన నిమిషను భారతీయ మీడియా బాధితురాలిగా చిత్రీకరించడం పట్ల తన కుటుంబం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు అబ్దేల్‌ఫట్టా పేర్కొన్నారు. కాగా, నిమిష ప్రియకు బుధవారం ఉరిశిక్ష అమలు చేయాల్సి ఉంది. 2 లో..

త్వరలో చైనా పర్యటనకు

# ప్రధాని మోదీ



- ☐ గల్వాన్‌లో సైనికుల ఘర్షణల తర్వాత మళ్లీ తొలిసారిగా చైనాకు...
- ☐ ఎస్‌సీఓ సదస్సుకు ప్రధాని హాజరుకానున్నట్లు సమాచారం
- ☐ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశం

మన గళం, న్యూఢిల్లీ : ప్రధాని మోదీ అతి త్వరలో చైనాలో పర్యటించనున్నారా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో చర్చలు జరపనున్నారా? అంటే జాతీయ మీడియా కథనాలు అవుననే అంటున్నాయి. గతంలో లద్దాఖ్ సరిహద్దుల్లో సైనికుల మధ్య జరిగిన ఘర్షణతో రెండు దేశాల మధ్య సంబంధాలు స్తంభించిపోయాయి. ఈ నేపథ్యంలో భారత్-చైనాల మధ్య దౌత్య సంబంధాలను పునరుద్ధరించేందుకు ఇరు దేశాలు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ తరుణంలో త్వరలో భారత ప్రధాని నరేంద్రమోదీ చైనా పర్యటనకు వెళ్లనున్నట్లు జాతీయ మీడియా కథనాలు స్పష్టం చేస్తున్నాయి. ఆగస్టులో జరిగే ఎస్‌సీఓ సదస్సుకు ప్రధాని హాజరుకానున్నట్లు తెలుస్తోంది. ఆగస్టు 31-సెప్టెంబరు 1 తేదీల్లో తియాంజిన్ వేదికగా షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ హైలెవల్ మీటింగ్ జరగనుంది. ఈ భేటీలో రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ సహా ఇతర దేశాధినేతలు 2లో..

# జగన్ రెడ్డిది నీచ చరిత్ర..

- రప్పా రప్పా అంటూ జగన్‌పై హోంమంత్రి అనిత ఫైర్
- జమదాని చీరలకు గుర్తింపు తీసుకువచ్చే దిశగా చర్యలు



మన గళం, అమరావతి : పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామంలో ఈరోజు హోంమంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. ఇంటింటికి వెళ్ళి ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం పాయకరావుపేటలో చేనేత సహకార సంఘాన్ని పరిశీలించిన మంత్రి.. మీడియాతో మాట్లాడారు. జమదాని చీర్లకు గుర్తింపు తీసుకువచ్చే దిశగా చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పారు . చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పాయకరావుపేట పట్టణంలో జమాదాని చీరలు నేయడం శుభపరిణామని.. చేనత కార్మికులకు చేయూతను ఇస్తామని హామీ ఇచ్చారు. చేనేత కార్మికుల సమస్యలను సంభందించిన మంత్రి దృష్టికి తీసుకొని వెళతామన్నారు. వైసీపీ అధినేత, 2 లో..




ఇంకా మిస్టరీగానే బాలిక

# హత్యా కేసు

మన గళం, కడప : ఆంధ్రప్రదేశ్ కడప జిల్లాలో ఇంటర్ విద్యార్థి వైష్ణవి హత్య మిస్టరీగా మారింది. బాలికను ప్రియుడు లోకేష్ హత్య చేశాడని మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపిస్తుండగా.. అసలు, మైనర్ బాలిక హత్య కేసులో ప్రియుడు లోకేష్ ప్రమేయం లేదని పోలీసులు పేర్కొనడం సంచలనంగా మారింది. అంతేకాకుండా ఆమెపై లైంగిక దాడి కూడా జరగలేదని వెల్లడించారు. గండికోటను పరిశీలించిన ఎస్పీ, డీఐజీ కీలక ఆధారాలు సేకరించారు. అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేస్తున్నట్లు వెల్లడించారు. సోమవారం ఉదయం 8 గంటల 30 2లో..

# అగ్రరాజ్యంలో కరోనా కలకలం




మరింత జన నష్టం సంభవించేది. తాజాగా అమెరికాలో కరోనా వైరస్ మరోసారి కల కలం సృష్టిస్తోంది. గత కొన్ని రోజులుగా అగ్రరాజ్యంలో కరోనా బారిన పడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రస్తుతం అమెరికాలో వేసవి కాలం కావడంతో, సెలవులను ఆస్వాదించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున ప్రయాణాలు చేస్తున్నారు. తీర ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాలకు తరలిపోవడం వల్ల వైరస్ వేగంగా వ్యాపిస్తోందని సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) వెల్లడించింది. ముఖ్యంగా ఫ్లోరిడా, టెక్సాస్, కాలిఫోర్నియా, ఒహియో వంటి రాష్ట్రాల్లో కేసుల సంఖ్య అధికంగా ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. సీడీసీ నివేదిక ప్రకారం, ఎన్బీ.1.8.1 మరియు ఎక్స్ఎఫ్ జీ అనే కొత్త వేరియంట్లు ప్రస్తుతం అమెరికాలో వ్యాప్తిలో ఉన్నాయి. ఈ కొత్త వేరియంట్ల ప్రభావం వల్ల గొంతు నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, గుండె బరువుగా ఉండటం వంటి లక్షణాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. వైరస్ వ్యాప్తిని అరికట్టడానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, గుండె బరువుగా ఉండటం వంటి లక్షణాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. వైరస్ వ్యాప్తిని అరికట్టడానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఏమైనా అనుమానిత లక్షణాలు కనిపిస్తే వెంటనే కరోనా పరీక్షలు చేయించుకోవాలని, తద్వారా వైరస్ వ్యాప్తిని నియంత్రించవచ్చని తెలిపారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, రద్దీ ప్రదేశాలకు వెళ్లినప్పుడు మాస్కులు ధరించాలని, సాధ్యమైనంత వరకు సామాజిక దూరాన్ని పాటించాలని అధికారులు కోరుతున్నారు. ఈ పరిణామాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరుతున్నారు.

# త్వరలో చైనా పర్యటనకు ప్రధాని మోదీ

పాల్గొనబోతున్నట్లు తెలుస్తోంది. బీజింగ్ పర్యటనలో భాగంగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశం ఉన్నట్లు సమాచారం. గతేడాది అక్టోబరులో రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సులో మోదీ, షీ జిన్‌పింగ్ ముఖాముఖీగా సమావేశమయ్యారు. 2020 తర్వాత నుంచి చైనాలో ప్రధాని మోదీ పర్యటించబోతుండటం మళ్లీ ఇప్పుడే. ప్రధాని మోదీ 2015లో తొలిసారిగా బీజింగ్‌కు వెళ్లారు. ఇప్పటివరకు ఐదుసార్లు ఆ దేశంలో పర్యటించారు. అయితే, ఐదేళ్ల క్రితం తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో ఇరుదేశాల మధ్య సైనికుల ఘర్షణ జరిగింది. దీంతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. వీటిని పునరుద్ధరించేందుకు ఇప్పుడు చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే ఇటీవల భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ చైనాలో పర్యటించి జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో ఇటీవలి పరిణామాల గురించి వీరివురూ చర్చించారు. ఎస్‌సీవో సభ్యదేశాల విదేశాంగ మంత్రుల సదస్సులో జైశంకర్ ప్రసంగించారు. జమ్మూకశ్మీర్‌ను పర్యాటకంగా దెబ్బతీసి, మతపరమైన విభజన తెచ్చేందుకే పహల్గాంలో ఉగ్రవాదులు దాడి చేశారని.. పాక్, చైనా మంత్రుల సమక్షంలోనే తెలిపారు.

# కేంద్ర క్రీడాశాఖ మంత్రితో సీఎం చంద్రబాబు సమావేశం

అవకాశాలున్నాయని సీఎం కేంద్రమంత్రికి వివరించారు. ఏపిలో క్రీడలకు సంబంధించి వివిధ మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనల్ని కేంద్రమంత్రికి అందేశారు నాగార్జునా యూనివర్సిటీ, కాకినాడలలో నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ల ఏర్పాటు, తిరుపతి, రాజమహేంద్రవరం, కాకినాడ, నరసరావుపేటలలో ఖేలో ఇండియా కింద మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం అభివృద్ధికి రూ. 27 కోట్లు, గుంటూరు బీఆర్ స్టేడియంలో మల్టీ స్పోర్ట్ కాంప్లెక్స్ ఏర్పాటుకు రూ. 170 కోట్లు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి రూ. 341 కోట్లు మంజూరు చేయాలని చంద్రబాబు కేంద్రమంత్రిని కోరారు. జిల్లాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించేందుకు అదనంగా ఖేలో ఇండియా కేంద్రాలు మంజూరు చేయాలని కోరారు. రాయలసీమలోని తిరుపతిలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా శిక్షణా కేంద్రం ఏర్పాటును పరిశీలించాలని ,2024-29 స్పోర్ట్స్ పాలసీలో భాగంగా ఏపీలో స్పోర్ట్స్ ఎకో సిస్టం అభివృద్ధికి చర్యలు చేపట్టినట్టు కేంద్రమంత్రికి చంద్రబాబు వివరించారు

ఖేలో ఇండియా మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ 2025ను ఏపీలో నిర్వహించేందుకు అవకాశం ఇవ్వడంపై కేంద్ర మంత్రి మాండవీయకు ధన్యవాదాలు తెలిపారు విజయవాడ, విశాఖ తదితర నగరాల్లో అత్యుత్తమ క్రీడా వేదికలపై వీటిని నిర్వహిస్తామని చంద్రబాబు కేంద్రమంత్రికి తెలిపారు. ఖేలో ఇండియా మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ నిర్వహణకు రూ.25 కోట్లు విడుదల చేయాలని కేంద్రమంత్రిని చంద్రబాబు కోరారు. చంద్రబాబు వినతి పట్ల కేంద్రమంత్రి సైతం సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

# ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు

కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీ ఆర్ పాటిల్ అధ్యక్షతన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం బుధవారం న్యూఢిల్లీలో జరిగింది. తెలుగు రాష్ట్రాల జల వివాదాలపై సుమారు గంటన్నర పాటు ఈ సమావేశం జరిగింది. అయితే ఈ సమావేశంలో పోలవరం-బనకచర్ల ప్రాజెక్ట్ ఆవశ్యతను సీఎం చంద్రబాబు వివరించినట్లు తెలుస్తుంది. గోదావరి నుంచి సముద్రంలోకి ఏటా 2 వేల నుంచి 3 వేల టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తాయని తెలిపారు. ఈ నీటిని బనకచర్ల ద్వారా రాయలసీమకు మళ్లిస్తే ఆ ప్రాంతానికి లబ్ది చేకూరుతోందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోదాహరణగా ఈ భేటీలో వివరించారని సమాచారం. అలాగే అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను సైతం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు ఆయన అందజేశారు. ఏ ఒక్క రాష్ట్రానికి ఇబ్బంది కలిగించకుండా.. సముద్రంలోకి వెళ్లే గోదావరి మిగులు జలాలను మాత్రమే వినియోగించుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేసినట్లు తెలుస్తుంది. ఇక తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ఎజెండాలోని 13 అంశాలపై ఈ



సమావేశంలో చర్చించారు.

# క్షమించవద్దు

కానీ బహుముఖ చర్చల కారణంగా ఆమె ఉరిశిక్షను నిలిపివేశారు. సౌదీ అరేబియాలోని ఏజెన్సీలతో పాటు భారత ప్రభుత్వం పూర్తి మద్దతు, యెమెన్‌లోని షూరా కౌన్సిల్‌లోని ఒక స్నేహితుడిని మధ్యవర్తిత్వం కోసం సంప్రదించిన గ్రాండ్ ముఫ్తీ అబూబకర్ ముస్లియార్ మతపరమైన జోక్యం ఫలితంగా తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఉరిశిక్షను వాయిదా వేయాలనే నిర్ణయం తీసుకున్నారు. ఇదిలాఉంటే... నిమిష ప్రియను క్షమించగలిగేది మృతుడి కుటుంబమే. అయితే, ఆయన కుటుంబంలో అభిప్రాయ భేదాలు తలెత్తడంతో అధికారులతో పాటు, చర్చలలో పాల్గొన్న మతపరమైన వ్యక్తులు ఈ సమస్యను పరిష్కరించడానికి తమ శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. అటు, కేరళ బిలియనీర్ ఎంఏ యూసుఫ్ అలీ కూడా ఈ విషయంలో అవసరమైన ఆర్థిక సహాయం అందించడానికి తన సంసిద్ధతను వ్యక్తం చేశారు.

# ఇంకా మిస్టరీగానే బాలిక హత్య కేసు

నిమిషాలకు బాలికని గండికోట తీసుకెళ్లిన ప్రియుడు లోకేష్ 10 గంటల 40 నిమిషాలకి ఒక్కడే వెనక్కి వెళ్లిపోయాడు. బాలిక కాలేజ్‌కి వెళ్లలేదనే విషయం ఇంట్లో తెలిసిందని భయపడి తనను అక్కడే వదిలేసి లోకేష్ వెళ్లిపోయినట్లు పోలీసులు వెల్లడించారు. ఆ తర్వాత గండికోటకు బాలిక అన్న సురేంద్ర వెళ్లినట్టు గుర్తించారు. ఆ తర్వాత ఏం జరిగిందనేది తెలియాల్సి ఉంది. బుధవారం స్పాట్‌కి ఎస్పీతో పాటు వెళ్లిన డీఐజీ ప్రవీణ్ పలు కీలక ఆధారాలు సేకరించి దర్యాప్తు ముమ్మరం చేశామని తెలిపారు. అయితే బాలికపై ఎలాంటి లైంగిక దాడి జరగలేదని తెలిపారు. బాలిక శరీరంపై దుస్తులు లేకుండా పడి ఉండడం వల్ల అఘాయిత్యం జరిగిందని అందరూ భావించారని, అయితే అలాంటిది ఏమీ జరగలేదన్నారు. నిందితుల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని డీఐజీ ప్రవీణ్ పేర్కొన్నారు హత్య ఎలా జరిగిందన్న విషయాన్ని వీలైనంత త్వరగా చేధిస్తామని.. స్పెషల్ టీమ్‌తో పాటు డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దింపినట్లు పోలీసులు వెల్లడించారు. అంతేకాదు వైష్ణవి హత్య కేసులో కుటుంబ సభ్యులను సైతం విచారించనున్నారు పోలీసులు. ఎన్నో ట్విస్టులతో హత్యా? లేదా పరువు హత్యా? ఇంకా మిస్టరీగానే గండికోట బాలిక హత్య కేసు కొనసాగుతోంది. బాలికను చంపింది ఎవరనేదానిపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి గండికోటలో సీసీ ఫుటేజ్‌లను పోలీసులు పరిశీలిస్తున్నారు.

# జంట హత్యల కలకలం

ఇద్దరు యువకులను ఓ వ్యక్తి పొడిచి పరారైనట్లు సమాచారం. రక్తపు మడుగులో పడి ఉన్న రెండు మృతదేహాలు చూసి స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటన గవర్నర్‌పేటలోని అన్నపూర్ణ థియేటర్ సమీపంలో చోటుచేసుకుంది. మృతులు ఇద్దరూ విజయనగరం జిల్లాకు చెందిన వారిగా తెలుస్తోంది. వారు క్యాటరింగ్ పనుల కోసం వచ్చి, అన్నపూర్ణ థియేటర్ సమీపంలో అద్దె గదుల్లో ఉంటున్నట్లు సమాచారం. స్థానికుల ద్వారా ఈ జంట హత్యలపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఓ రౌడీషీటర్ ఆ ఇద్దరు యువకులను కత్తితో పొడిచి హతమార్చినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తల్లిదండ్రులకు ఆధార్ బిగ్ అప్డేట్

మన గళం, న్యూఢిల్లీ : చిన్నారుల ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేషన్‌కు సంబంధించి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ కీలక అలర్ట్ జారీ చేసింది. చిన్నారికి ఏడేళ్లు వచ్చినా బయోమెట్రిక్ వివరాలు అప్డేట్ చేయకపోయి ఉంటే.. ఆ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని తల్లిదండ్రులకు, సంరక్షకులకు సూచించింది. ఈ మేరకు కీలక ప్రకటన విడుదల చేసింది. 5 నుండి 7 సంవత్సరాల వయస్సు గల పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆధార్ బయోమెట్రిక్‌లను వీలైనంత త్వరగా అప్‌డేట్ చేయాలని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ రిమైండర్ లో పేర్కొంది. ఆధార్ నమోదు కేంద్రాలలో 7 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు బయోమెట్రిక్ నవీకరణలు ఉచితం అని పేర్కొంది. అయితే, 7 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలకు అప్డేషన్ ప్రక్రియ ఆలస్యం అయితే.. ఆధార్ నంబర్‌ను రద్దు చేయవచ్చు లేదా.. ఆలస్యమైన అప్డేషన్లకు రూ.100 రుసుము వర్తిస్తుంది.

**– ఈ అప్డేషన్ ఎందుకు ముఖ్యమైనది?**

"నవీకరించబడిన బయోమెట్రిక్‌తో కూడిన ఆధార్ జీవన సౌలభ్యాన్ని సులభతరం చేస్తుంది.. పాఠశాల అడ్మిషన్లు, ప్రవేశ పరీక్షలకు నమోదు చేసుకోవడం, స్కాలర్‌షిప్‌ల ప్రయోజనాలను పొందడం, (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) పథకాలు లాంటి మొదలైన సేవలను పొందేందుకు ఆధార్ అప్డేట్ గా ఉండటం ముఖ్యం.. ఏడేళ్లు దాటిన బయోమెట్రిక్ వివరాలు అప్డేట్ చేయకపోతే.. ఆధారం నంబర్ డీయాక్టివేట్ అవుతుంది.." అని నొక్కి చెప్పింది. తల్లిదండ్రులు/సంరక్షకులు తమ పిల్లలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించింది.

**– ఇది ముందుగా ఎందుకు చేయలేము?..**

"ఐదేళ్ల లోపు పిల్లల ఆధార్ నమోదు కోసం వేలిముద్రలు.. ఐరిస్ బయోమెట్రిక్స్ సేకరించబడవు..



ఎందుకంటే అవి ఆ వయస్సులో పరిపక్వత చెందవు" అని స్పష్టం చేసింది. ఈ ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి, పిల్లల ఆధార్‌తో అనుసంధానించబడిన రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌లకు హెచ్చరికలను పంపడం ప్రారంభించింది.. తల్లిదండ్రులను తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్ పూర్తి చేయాలని కోరింది.

# జగన్ రెడ్డిది నీచ చరిత్ర..

మాజీ జగన్‌పై అనిత తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ మానవత్వం ఉన్న మనిషిలా వ్యవహరించడం లేదని అన్నారు. 50 వేల మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని వైసీపీ నేత ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆమె తప్పుబట్టారు. చెల్లి వరసయ్యే ప్రశాంతిరెడ్డిపై ప్రసన్నకుమార్ చేసిన వ్యాఖ్యలను న్యాయస్థానాలు కూడా తప్పు పట్టాయని.. కానీ జగన్ కు ఆ వ్యాఖ్యలు తప్పుల్లా కనిపించడం లేదని ఫైరయ్యారు. ప్రసన్నకుమార్ రెడ్డి.. జగన్ దగ్గరే నేర్చుకున్నారని చురకలు అంటించారు. రక్తం పంచుకుని పుట్టిన సొంత చెల్లి గురించే తప్పుడు ప్రచారం చేసిన నీచ చరిత్ర జగన్ రెడ్డిది అని ఆరోపించారు. రౌడీషీటర్లను, బెట్టింగ్ యాప్‌లలో డబ్బులు పోగొట్టుకొని ఆత్మహత్య చేసుకున్న వారినే జగన్ పరామర్శిస్తున్నారని సెటైర్లు వేశారు. జగన్ ఒకసారి తలకాయ, మరోసారి మామాడికాయ తొక్కించారని చురకలు అంటించారు. జగన్ చేస్తున్న కార్యక్రమాలపై ప్రజలు కూడా ఆలోచన చేయాలని హితవు పలికారు. ఒక ప్రజాప్రతినిధిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు గాను ప్రసన్నకుమార్ రెడ్డిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.



# ఆందోళన కలిగిస్తున్న నిఫా వైరస్

మన గళం డెస్క్ : కేరళలో ప్రమాదకర నిఫా వైరస్ మరోసారి ఆందోళన కలిగిస్తున్నది. ఈ వ్యాధి సోకి ఒక టీనేజర్ గత నెల 1న కోజీకోడ్‌లోని ఒక ప్రైవేట్ దవాఖానలో మరణించిన విషయం తెలిసిందే. తాజాగా నిఫా కారణంగా మరో మరణం నమోదైంది. పాలక్కాడ్‌లోని మన్నర్కాడ్ ప్రాంతానికి చెందిన 50 ఏళ్ల వ్యక్తి తీవ్రమైన శ్వాసకోశ ఇబ్బందితో మరణించాడు. అతడికి నిర్వహించిన ప్రాథమిక పరీక్షల్లో నిఫా నిర్ధారణ అయ్యింది. దీంతో కేరళ ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ఆరు జిల్లాల్లో అలర్ట్ ప్రకటించింది. పాలక్కాడ్, మలప్పురం, కోజీకోడ్, త్రిస్సూర్, కన్నూర్, వయనాడ్ జిల్లాల్లో హై అలర్ట్ ప్రకటించారు. నిఫా, నియంత్రణ చర్యలు, కాంటాక్ట్ ట్రేసింగ్‌ను ముమ్మరం చేశారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా 675 మంది నిఫా కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్నట్లు కేరళ ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ తెలిపారు. మలప్పురం జిల్లాలో 210, పాలక్కాడ్‌లో 347, కోజీకోడ్‌లో 115, ఎర్నాకులంలో ఇద్దరు, త్రిస్సూర్‌లో ఒకరు ఉన్నారు. మలప్పురంలో ఓ వ్యక్తి నిఫా కారణంగా ఐసీయూలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ఈ జిల్లాలో 82 నమూనాలను పరీక్షించగా నెగెటివ్ వచ్చినట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. ఇక పాలక్కాడ్‌లో 12 మంది ఐసోలేషన్‌లో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు.

# ఎంపీ బస్తిపాటి నాగరాజును కలిసిన ఆర్.యూ వీ.సీ



మనగళం, కర్నూలు సిటీ: రాయలసీమ విశ్వవిద్యాలయం వైస్ చాన్సిలర్ ప్రొఫెసర్ వెంకట బసవ రావు బుధవారం ఎంపీ బస్తిపాటి నాగరాజును మర్యాద పూర్వకంగా కలిశారు. నగరంలోని ఎంపీ కార్యాలయంలో అయనను కలిసిన వీ.సీ పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్బంగా రాయలసీమ యూనివర్సిటీ కి సంబంధించిన పలు సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ నాగరాజు హామీ ఇచ్చారు.

# జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ పొడిగింపు

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంగళవారం జీవో యం.యస్ నెం. 77 ను జారీ చేసిందని కర్నూలు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.జయమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అక్రిడిటేషన్లు అమలులో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి




మనగళం, కర్నూలు సిటీ : ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సూచించారు. నగరంలోని తన కార్యాలయం ఆవరణలో భాగ్యానంద్ బోటానికల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్బంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు చూపుతున్న పర్యావరణ దృక్పథానికి అనుగుణంగా భాగ్యానంద్ సొసైటీ జిల్లాలో 30 వేల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. మొక్కల పెంపకంతో కాలుష్యాన్ని నియత్రించవచన్నారు. నాటిన ప్రతి మొక్కను కాపాడు కోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగ్యానంద్ బోటానికల్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్. ప్రవీణ్ , రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, టీడీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ పెయింటర్స్ కు ఉపాధి అవకాశాలు కల్పించాలి



మనగళం, కర్నూలు, సిటీ: భవన నిర్మాణ పెయింటర్స్ కు ఉపాధి అవకాశాలు కల్పించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం న్యూ సిటీ అధ్యక్షుడు షేక్ మాబాషా, నగర కార్యదర్శి ఆర్ నరసింహులు, పెయింటర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు జాఫర్ హుస్సేన్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానికంగా జరిగిన బిల్డింగ్ పెయింటర్స్ జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికులకు రక్షణగా ఉన్న సంక్షేమ బోర్డును వైయస్సార్ ప్రభుత్వం 1214 జీవోను తీసుకొచ్చి బోర్డును నిలుపుదల చేసి కార్మికులకు అన్యాయం చేసిందని విమర్శించారు. అయితే టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునర్ ప్రారంభిస్తామని ఇచ్చిన హామీని సీఎం చంద్రబాబు విస్మరించారని ఆరోపించారు. ఇప్పటికైనా చంద్రబాబు స్పందించి తమకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. అనంతరం పెయింటర్స్ యూనియన్ వార్డు నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా వి చిరంజీవి, అధ్యక్షుడిగా వి రమేష్, సహాయ కార్యదర్శులుగా వై సురేష్ బాబు, ఎంకె గోపాల్, ఉపాధ్యక్షుడిగా పి ప్రకాష్, కే మధుబాబు, ఎస్ జలాలుద్దీన్, కమిటీ సభ్యులుగా షాలుమియా, ఎస్. చాంద్ బాషా, బి వెంకటేశ్వర్లు, పి సర్దార్, ఖాన్, పి రహీం, కే విజయ్, రాము, శేఖర్, కాజా పీర్, షంషీర్ ను ఎన్నుకున్నారు.

# అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి


= సీఎం పర్యటన సందర్భంగా ఎయిర్పోర్ట్ లో పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేయండి = జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





మనగళం, కర్నూలు, జూలై 16 : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్బంగా కర్నూలు ఎయిర్పోర్ట్ లో పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. ఈ నెల 17న నంద్యాల జిల్లా మల్యాల వద్ద హెచ్ఎన్ఎస్ఎస్ నుండి నీటిని విడుదల చేసే కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారని, అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ మేరకు తొలుత ముఖ్యమంత్రి కర్నూలు విమానాశ్రయానికి చేరుకోనున్నందున బుధవారం జిల్లా కలెక్టర్ ఎయిర్పోర్ట్ లో ఏర్పాట్లను ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎయిర్పోర్ట్ లో సేఫ్ రూమ్ ఏర్పాటు చేయాలని, మెడికల్ టీమ్ కూడా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా ఓర్వకల్లు పీహెచ్సి లో కూడా సేఫ్ రూమ్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీఎంహెచ్ఓ ను ఆదేశించారు. అగ్నిమాపక వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని, లాంజ్ లో తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా రోడ్డు మార్గంలో వెళ్లేందుకు వీలుగా కూడా కాన్వాయ్ లో వాహనాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిటిసిని ఆదేశించారు.. రోడ్డు మార్గంలో ఏవైనా మరమ్మతులు ఉంటే చేయించాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు. కార్యక్రమంలో ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యా సాగర్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆర్అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, ఇంచార్జి డిఎంహెచ్ ఓ డా.భాస్కర్ రాజు, డిటిసి శాంత కుమారి, అగ్నిమాపక శాఖ అధికారి అవినాష్ జయసింహ తదితరులు పాల్గొన్నారు.

# 31 లోపు బంగారు కుటుంబాల దత్తత పూర్తి కావాలి



– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

మనగళం, కర్నూలు కలెక్టరేట్: బంగారు కుటుంబాల దత్తత జూలై 31వతేది లోపు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో నియోజకవర్గ స్పెషల్ అధికారులు, ఎంపిడిఓలు, డిస్ట్రిక్ట్ విజన్ ప్లాన్ యూనిట్, నియోజకవర్గ విజన్ ప్లాన్ యూనిట్ సభ్యులతో జీరో పావర్టీ పి4 పాలసీ అమలుపై జిల్లాకలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీరో పావర్టీ పి4 పాలసీ అమలు లో భాగంగా జిల్లాలో 64128 బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందన్నారు.గ్రామాలు, వార్డుల్లో ఈ నెల 15 నుండి 25 వ తేదీ వరకు గ్రామసభలను నిర్వహించడం జరుగుతోందని, గ్రామ సభల్లో ఈ బంగారు కుటుంబాల జాబితాను మరోసారి పరిశీలన చేసి,అర్హులైన వారితో తుదిజాబితాను తయారు చేయాలన్నారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం అంటే ఆర్థికంగా సాయం చేయడం అని అనుకోకూడదని, చదువు, ఉద్యోగం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినియోగించు కునేలా సరైన విధంగా మార్గదర్శనం చేసి ఆ కుటుంబాన్ని అభివృద్ధి చేయడం కూడా ఇందులో భాగం అని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో స్థితిమంతులు, విద్యావంతులు, ఉద్యోగులు, వైద్యులు, గ్రామ పెద్దలు తదితరులను మార్గదర్శకులుగా గుర్తించాలన్నారు. ఆర్డీఓలు, తహసీల్దార్ ఈ కార్యక్రమం అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్స్, ఇండస్ట్రీస్, డాక్టర్స్ తదితరులను భాగస్వాములను చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పి 4 పాలసీ స్టేట్ కన్సల్టెంట్ స్పర్శ్, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, ఇండస్ట్రీస్ జిఎం జవహర్ బాబు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్ , డిపిఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఈని సన్మానించిన శివారు కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు




మనగళం, కర్నూలు సిటీ: విద్యుత్ సమస్యలు పరిష్కరించిన ఎస్ఈ ఉమాపతిని శివారు కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు సన్మానించారు. లో వోల్టేజ్ మూలంగా ల్యాప్ ట్యాబులు, టీవీలు పనిచేయక, లైట్లు వెలగక దాదాపు మూడేళ్లుగా ఇబ్బందులు పడుతున్నామని లక్ష్మీ వెంకటేశ్వర గ్రీన్ సిటీ ప్రజలు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ఎస్ఈ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారు. ఎస్ఈ ఆదేశాల మేరకు విద్యుత్ ఇంజనీర్లు, సిబ్బంది కొత్త స్తంభాలు తోపాటు ట్రాన్సఫారం ఏర్పాటు చేశారు. దీంతో లోఓల్టేజీ సమస్య తీరింది. దీంతో కాలనీ ప్రజలు, అసోసియేషన్ ప్రతినిధులు ఎస్ఈని సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాజా హుస్సేన్, నాయకులు నిరంజన్, ముజీబ్, డాక్టర్ అనీఫ్, నిస్సార్, కాలేజీ ప్రిన్సిపల్ రమణ, గౌస్ మొద్దీన్, మహమ్మద్ యూనుస్, అన్వర్ బాషా పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి

మనగళం, కర్నూలు సిటీ: తాను ఎలాంటి అనారోగ్యానికి గురైన ఆర్.ఎం.పీ వైద్యులతోనే వైద్యం చేయించుకుంటానని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు నగరంలోని శ్రీ లక్ష్మి కల్యాణ మండపంలో నిర్వహించిన ఉమ్మడి కర్నూలు జిల్లాల గ్రామీణ వైద్యుల మహాసభకు మంత్రి టీజీ భరత్, ఎం.ఎల్.సీ టీడీ జనార్ధన్, ఎమ్మెల్యేలు కేఈ శ్యామ్ బాబు, గౌరుచరితారెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి తో కలిసి ఎంపీ హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు ఆర్.ఎం.పి వైద్యులు నిరంతరం అందుబాటులో ఉంటూ వైద్యం అందిస్తుంటారన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించడంలో గ్రామీణ వైద్యుల సేవల అభినందనీయమన్నారు. గ్రామీణ వైద్యుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకుపోయి, పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.




– ఎంపీ బస్తిపాటి నాగరాజు

# పురమిత్ర యాప్ లో సమస్యలు తెలియజేయండి



– మంత్రి టీజీ భరత్

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగర ప్రజలు తమ సమస్యలను తెలిపేందుకు పుర మిత్ర యాప్ ను ఉపయోగించుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ సూచించారు. పుర మిత్ర యాప్ ద్వారా సమస్యలను ఫొటో తీసి పోస్ట్ చేయాలని.. తద్వారా అధికారులు స్పందించి వెంటనే పరిష్కరిస్తారని చెప్పారు. వార్డుల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా యాప్ లో ఉన్న విధంగా వివరాలు నమోదు చేయాలని సూచించారు. పురపాలక శాఖ పురమిత్ర యాప్ ను ప్రజలందరికీ అందుబాటులోకి తెచ్చిందనీ, ఈ యాప్ డౌన్ లోడ్ చేసుకుని స్మార్ట్ ఫోన్ తో అక్కడి సమస్య తీవ్రత తెలిసేలా ఫొటోలు తీసి అప్లోడ్ చేస్తే సిబ్బంది 24 గంటల వ్యవధిలో సమస్యను పరిశీలించేందుకు వస్తారన్నారు. తర్వాత పరిష్కరించేందుకు కృషి చేస్తారని చెప్పారు. ప్రజలు సమస్యను తెలిపేందుకు అధికారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని.. పారిశుద్ధ్యం, నీటి సరఫరా, వీధిదీపాలు, ఇతర సమస్యలను ఈ యాప్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లొచ్చన్నారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి టీజీ భరత్ తెలిపారు.

# పందుల పోషణకు బస్తిపాడులో స్థలం కేటాయింపు

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరంలో పందుల బెడద నివారణకు నగరపాలక సంస్థ చర్యలు తీసుకుంటుంది. నగరపాలక కార్యాలయంలో యూఎల్బీ స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు పందుల పెంపకపుదారులు బస్తిపాడు నందు 362, 552 సర్వే నెంబర్ల నందు 4.15 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించిందని, పందులను పెంపకపుదారులు అక్కడికి తరలించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మేయర్ బి.వై. రామయ్య, కమిషనర్ పి.విశ్వనాథ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నగరానికి ‘న్యూ లుక్’ తేవాలి



- మున్సిపల్ అధికారుల సమీక్షలో మంత్రి టీజీ భరత్
- ఆగస్టు ఆఖరు నాటికి పార్కులను తీర్చిదిద్దాలి
- రహదారులపై ఎక్కడా గుంతలు కనిపించకూడదు
- ప్రగతి పనులు పూర్తి చేయడంలో జాప్యం తగదు

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరాన్ని ఆధునిక హంగులతో తీర్చిదిద్ది ‘న్యూ లుక్’ తేవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో మున్సిపల్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. నూతన కమిషనర్ పి.విశ్వనాథపై ఉన్నతాధికారుల్లో మంచి అభిప్రాయం ఉందని, పనితీరు బాగుంటుందని మంత్రి కితాబిచ్చారు. విశాఖపట్నం తరహాలో నగరాన్ని తీర్చిదిద్దేందుకు కలిసికట్టుగా పనిచేయాలని మంత్రి సూచించారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన తర్వాత నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం గత సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల పురోగతిపై మంత్రి ఆరా తీశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాల్సిందేనని, పనులు పటిష్టంగా ఉండేందుకు ఇంకా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనులను చేపట్టకుండా జాప్యం చేస్తున్న గుత్తేదారులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజ్ విహార్ సమీపంలోని ఎల్లమ్మ గుడి నుండి జమ్మి చెట్టు వరకు హంద్రీ నది ఒడ్డున నిర్మిస్తున్న రహదారి పనులను వేగవంతం చేయాలని, బండ్ మరింత పటిష్టంగా ఉండేందుకు జలవనరుల శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని సూచించారు. ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ రుసుముల మొండి బకాయిల వసూళ్లకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని పేర్కొన్నారు. శిథిలావస్థకు చేరిన నీటి ట్యాంకుల నాణ్యత సామర్థ్యాన్ని పరిశీలించాలని సూచించారు. పార్కుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని, ఆగస్టు ఆఖరు నాటికి పార్కుల్లో మరమ్మత్తులు పూర్తి చేయాలని ఆదేశించారు. రహదారులపై ఎక్కడా గుంతలు కనబడకుండా ఎప్పటికప్పుడు పూడ్చడానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. డిసెంబర్ నాటికి 30 వేల మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కమ్యూనిటీ హాల్స్‌లలో ఉన్న సచివాలయాను ఖాళీ చేసి, వాటి పైకి తరలించడం లేదా మరోచోటికి మార్చే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రహదారుల విస్తరణ పనులు జాప్యం చేయెుద్దని, స్థలం కోల్పోయే బాధితులతో త్వరితగతిన మాట్లాడి నష్టపరిహారం అందించాలని, త్వరగా విస్తరణ పనులను చేపట్టాలని ఆదేశించారు. వెండర్ జోన్లను సైతం ఆలస్యం చేయకుండా త్వరగా ఏర్పాటు చేయాలన్నారు. మరుగుదొడ్ల నిర్వహణ మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఎంఈ లీల ప్రసాద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, సూపరింటెండెంట్లు సుబ్బన్న, స్వర్ణలత, మంజూర్ బాష, కార్పొరేటర్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణ కవచం శక్తి యాప్





మనగళం, కర్నూలు క్రైం: మహిళల రక్షణకు పోలీసు యంత్రాగం పకడ్బందీగా చర్యలు తీసుకుంటుంది. శక్తి యాప్, శక్తి వాట్సాప్ నెంబర్ 7993485111 మహిళలకు రక్షణ కవచాలని, ఆపద సమయంలో భద్రత కల్పిస్తాయని మహిళలు, విద్యార్థినిలకు పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు బుధవారం పోలీసులు పాఠశాలలు , కళాశాలల్లో విద్యార్థులకు శక్తి యాప్, శక్తి వాట్సాప్ పై అవగాహన కల్పిస్తున్నారు. విద్యార్థుల సెల్ లలో యాప్ లను డౌన్ లోడ్ చేయించడంతోపాటు వాటి ప్రయోజనాలు, ఉపయోగించే విధానాలను పోలీసులు వివరిస్తున్నారు. అదేవిధంగా బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్ లు, అంగన్వాడీ కేంద్రాలతోనూ యాప్ ల ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తూ చైతన్య పరుస్తున్నారు. శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవడం వల్ల విద్యార్థులకు రక్షణ , భద్రత ఉంటుందని. ప్రతి ఒక్కరు శక్తి యాప్ ను ఫోన్లో నిక్షిప్తం చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శక్తి టీం బృందాలు తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా డయల్ 112, ఎస్ఓఎస్ బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. అదేవిధంగా డయల్ - 112, 181, 1098, 1930 నెంబర్ల ఉపయోగాలు, సోషల్ మీడియా ప్రభావం, చదువు ప్రాముఖ్యతను వివరిస్తున్నారు

# సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఏవీ నాగేశ్వరరావు




మనగళం, కర్నూలు సిటీ: హక్కుల సాధన లక్ష్యంగా కార్మికులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఏవీ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పి.ఎస్ రాధాకృష్ణ అధ్యక్షతన కార్మిక కర్షక భవన్ లో నిర్వహించిన కార్యకర్తల వర్క్ షాప్ లో ఆయన మాట్లాడారు. జూలై 9న దేశవ్యాప్తంగా జరిగిన సమ్మెను కార్మికులు జయప్రదం చేయడం ద్వారా మోడీ ప్రభుత్వానికి హెచ్చరిక పంపారని తెలిపారు. మోడీ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తూ కార్మిక చట్టాలను మారుస్తూ లేబర్ కోడ్లను అమలు చేయడానికి ప్రయత్నిస్తే గుణపాఠం తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో ఉండే కూటమి ప్రభుత్వం మోడీ విధానాలను దొడ్డిదారిన అమలు చేయడానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు. పని గంటలు పెంచడం, రాత్రిపూట మహిళలు పనిచేయడానికి అనుమతులు ఇవ్వడం ద్వారా లేబర్ కోడ్స్ ను అమలు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విధానాలు మార్చుకోకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం విద్యుత్తు రంగ సంస్థలో అనేక మార్పులను తీసుకొని వచ్చిందని, అందులో భాగంగా స్మార్ట్ మీటర్లను బిగించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. స్మార్ట్ మీటర్ల వల్ల పేద,మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్ మాట్లాడారు. కార్యక్రమంలో శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పి నిర్మల, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాయిబాబా, విజయ్ నారాయణస్వామి, ప్రభాకర్, గోపాల్, రాముడు, రాజశేఖర్, సుధాకరప్ప, బి. రాధాకృష్ణ మెహమూద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వం పై వన్ కే ర్యాలీ




మనగళం, కర్నూలు సిటీ: ప్రీం కోర్ట్ మధ్యవర్తిత్వ విభాగం సూచనల మేరకు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అధ్యక్షులు జి.కబర్ధి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి దివాకర్, కర్నూలు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హరినాథ్ చౌదరి బుధవారం మధ్యవర్తిత్వం పై వన్ కే ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కర్నూలు న్యాయ సేవా సదన్ జిల్లా కోర్ట్ ప్రాంగణం నుండి మున్సిఫ్ కోర్ట్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ కొండారెడ్డి బురుజు వరకు సాగింది. జిల్లా జడ్జి మాట్లాడుతూ ప్రజలకు మీడియేషన్ వలన కలిగే లాభాలు, కేసులను త్వరగా ఎలా పరిష్కరించుతారో తెలియజేశారు. ఈ మీడియేషన్ ను ఉపయోగించుకుంటే ప్రజలు తమ కేసులను త్వరగా పరిష్కరించుకోవడానికి వీలవుతుందన్నారు. ర్యాలీ లో శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, అదనపు జిల్లా జడ్జిలు, బార్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, న్యాయవాదులు నాగశేషయ్య, యూ. వి. లక్ష్మి, ఉమాదేవి, ఆశ బాయి, పోలీసులు పాల్గొన్నారు.

# సింగిల్ డెస్క్ పోర్టల్ దరఖాస్తులను పరిష్కరించాలి

- జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : ఉత్పాదన, సేవా రంగాల్లోని 25 యూనిట్లకు మొత్తం 96.08 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాలను మంజూరు చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి డి రాము నాయక్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పారిశ్రామిక, ఎగుమతుల ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహం కొరకు పెట్టుబడి రాయితీ, పావలవడ్డీ, విద్యుత్, సేల్ టాక్స్, తదితర రాయితీల క్రింద జిల్లాలో ఉత్పాదన, సేవా రంగాల్లోని 25 యూనిట్లకు మొత్తం 96.08 లక్షలు విలువైన రాయితీ ప్రయోజనాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత త్రైమాస కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతులు కోసం 116 దరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానంలో ఆయా శాఖల ద్వారా 94 పరిశ్రమలకు అనుమతులు మంజూరు అయ్యాయని, వాటిలో 22 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. పరిశీలనలో ఉన్న దరఖాస్తులు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని డిఆర్ఓ సంబంధిత అధికారులను ఆదేశించారు. పిఎం విశ్వకర్మ పథకం క్రింద నమోదైన దరఖాస్తులను పరిశీలించి స్టేజ్-3కి పంపడం జరిగిందన్నారు. “వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్” (ఒక జిల్లా ఒక ఉత్పత్తి)లో భాగంగా జిల్లాలో ఎక్కువ ప్రాముఖ్యత ఉన్న వాటిని పెద్ద ఎత్తున ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ క్రింద చేపడుతున్న సర్వేను కూడా సంబంధిత అధికారులు పూర్తి చేసేలా చూడాలని సంబంధిత అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం ఎస్.మహబూబ్ బాషా, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణ రెడ్డి, ఎల్డీఎం రవీందర్ కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ శ్రీ కిషోర్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రాజమహేంద్రనాథ్, నంది డైరీ మేనేజింగ్ డైరెక్టర్ కల్లూరి రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత



- నగర మేయర్ బి.వై. రామయ్య
- 22 తీర్మానాలకు స్థాయి సంఘం ఆమోదం
- రూ.7.31 కోట్ల అభివృద్ధి పనులకు పచ్చజెండా

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత కల్పిస్తున్నామని నగర మేయర్ బి.వై. రామయ్య తెలిపారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. మొత్తం 22 తీర్మానాలు, రూ.7.31 కోట్ల అభివృద్ధి పనులకు పచ్చజెండా ఊపారు. కార్యక్రమంలో కమిషనర్ పి.విశ్వనాథ, అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఇశ్రాయేలు, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆమోదించిన తీర్మానాల్లో ముఖ్యమైని..

1. 200 మంది ప్రత్యేక పారిశుద్ధ్య కార్మికులు కాలపరిమితి మరో 5 నెలలకు పొడిగించి, అందుకు అవసరమైన రూ.1.72 కోట్లు కేటాయించారు.
2. 7వ వార్డు జెండావీధి, సున్నం వీధి ప్రాంతాల్లో సిసి డ్రైన్, రహదారుల నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు చేశారు.
3. శ్రీబసవ కూడలి (శ్రీరామ టాకిస్ సర్కిల్) సెంట్రల్ మీడియన్ల అభివృద్ధికి రూ.50 లక్షలు కేటాయించారు.
4. మోక్షగుండం విశ్వేశ్వరయ్య (గాయత్రీ ఎస్టేట్) కూడలి విస్తీర్ణం తగ్గించి, అభివృద్ధి చేయుటకు రూ.25 లక్షలు కేటాయింపు.
5. 46వ వార్డు అశోక్ నగర్ పాలకొట్టాల ప్రాంతంలో డ్రైనేజీ కాలువ నిర్మాణానికి రూ.49.60 లక్షలు కేటాయింపు.
6. 49వ ఎన్.ఆర్. పేట నాయుడు అపార్ట్మెంట్ వద్ద రూ.22 లక్షలతో సిసి రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్.
7. తుంగభద్ర నది వద్ద ఓల్డ్ పంప్ హౌస్ నందు రూ.22.50 లక్షలతో వాహనాల గ్యారేజ్ నిర్మాణానికి పచ్చజెండా ఊపారు.
8. 19వ వార్డు రాంప్రియా నగర్ నందు రూ.45 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.
9. 20వ వార్డు బిటిఆర్ నగర్ నందు సిసి డ్రైన్, రహదారుల నిర్మాణానికి రూ.49.00 లక్షలు మంజూరు.
10. 31వ వార్డు శరీన్ నగర్ నందు రూ.35.00 లక్షలతో సిసి రహదారి నిర్మాణానికి పచ్చజెండా ఊపారు.
11. పెద్దపాడు నందు రూ.49.90 లక్షలతో సిసి రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.
12. 29వ వార్డు సాంబశివ నగర్, పార్థసారథి నగర్ ప్రాంతాల్లో రూ.30 లక్షలతో పైప్‌లైన్ నిర్మాణానికి ఆమోదం తెలిపారు.
13. 22 రకాల విద్య, వైద్య సంస్థలకు సంబంధించి 12 సంవత్సరాల క్రితం పెంచిన శానిటేషన్, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ల జారీ రుసుమను పెంచుతూ ఆమోదం తెలిపారు.
14. సియన్‌జి వ్యర్థాలను ఆగస్టు 1 నుండి ఎక్కడబడితే అక్కడ పాడేయకుండా, నగరపాలక తెలిపిన ప్రైవేటు సంస్థల ద్వారా ట్రాక్టర్‌కు రూ.1,000, టిప్పర్‌కు రూ.2,000 చెల్లించి జొహరపురం సి %డ% డి రీసైక్లింగ్ ప్లాంట్‌కు తరలించుట, నిబంధనలను ఉల్లంఘించిన వ్యక్తులపై రూ.1,000 నుండి రూ.25,000 జరిమానా విధించుటకు కమిషనర్‌కి అధికారాలు బదలాయింపు.
15. 40వ వార్డు సంతోష్ నగర్ నందు రూ.45 లక్షలతో సిసి రహదారులు, డ్రైనేజీ నిర్మాణానికి ఆమోదం తెలిపారు.
16. 18వ వార్డు జొహరపురం అబ్దుల్ సత్తార్ నగర్ నందు రూ.18 లక్షలతో పైప్‌లైన్, రూ.50 లక్షలతో డబ్ల్యూబియం రహదారి నిర్మాణానికి ఆమోదం.
17. 17వ వార్డు జొహరపురం తెలుగు గేరి నందు శిథిలావస్థకు చేరిన పబ్లిక్ టాయిలెట్ల పునః నిర్మాణానికి రూ.38.50 లక్షలు కేటాయింపు.

# సంపాదకీయం

ఉపవాసాలకు ఉద్దిష్టమైనది దక్షిణాయణం

మన పూర్వీకులు సూర్య భగవానుని గమనం ప్రకారం యుగాలుగానూ, యుగాలను సంవత్సరములుగానూ, సంవత్సరములను మాసములు గానూ, మాసములను వారములు గానూ, వారములను రోజులు గానూ, రోజులను జాములు గానూ, జాములను ఘడియలు గానూ కాల గమనాన్ని తెలుసు కోవటానికి విభజించారు. సంవత్సరంలో ఉన్న 12 మాసములను రెండు ఆయనాలుగా విభజించారు. సూర్య భగవానుడు మకర రాశిలో ప్రవేశించినప్పుడు ఉత్తరాయణం, కర్కాటక రాశిలో ప్రవేశించినప్పుడు దక్షిణాయణం ఏర్పడతాయి. ఖగోళ శాస్త్రం ప్రకారం జనవరి 15 నుంచి జూలై 16 వరకు ఉత్తరాయణం, జూలై 17 నుంచి జనవరి 14 వరకు దక్షిణాయనం అని అంటారు. సాయన ఉత్తరాయణం ప్రతి సంవత్సరం డిశంబర్ 21-22 తేదీల్లో ప్రారంభం అవుతుంది. అలాగే సాయన దక్షిణాయణం జూన్ 21-22 తేదీల్లో ప్రారంభం అవుతుంది. అయితే భారతీయ గ్రహగణితం నిర్ణయ గణితం కాబట్టి ఆయనాంశ కారణంగా సాయన, నిర్ణయ సంక్రాంతుల్లో ఇలా మార్పు కననిపిస్తుంది. ఖగోళ శాస్త్రం ప్రకారం.. సూర్యుడి గమనంలో మార్పులే ఉత్తరాయణ, దక్షిణాయనాలు. 'అయనం' అంటే ప్రయాణం అని అర్థం. దక్షిణాయనం అంటే దక్షిణ దిశగా ప్రయాణం చేయడమనే అర్థం వస్తుంది. సూర్యుడు తూర్పు దిశలో ఉదయిస్తాడని తెలుసు. కానీ సూర్యోదయాన్ని గమనిస్తే, అది తూర్పు దిక్కున జరగదు. సూర్యుడు సరిగ్గా తూర్పు దిశ మధ్యలో ఉదయించేది ఏడాదిలో 2 రోజులు మాత్రమే. అవి మార్చి 21, సెప్టెంబరు 23. మిగతా ఆరు నెలలు ఈశాన్యానికి దగ్గరగా, మరో 6 నెలల ఆగ్నేయానికి దగ్గరగా సూర్యోదయం జరుగుతుంది. సూర్యుడు ఈశాన్యానికి దగ్గరగా ఉదయించే కాలాన్ని ఉత్తరాయణం అని, ఆగ్నేయానికి దగ్గరగా ఉదయించే కాలాన్ని దక్షిణాయణం అని అంటారు. ఈ దక్షిణాయనంలో సూర్యుడు భూమధ్య రేఖకు దక్షిణ దిశలో పయనిస్తాడు. సూర్య గమణాన్ని బట్టి మన భారతీయులు కాలాన్ని రెండు భాగాలుగా విభజించారు . భూమధ్యరేఖకు ఉత్తరదిశలో సూర్యుడు కనిపిస్తే ఉత్తరాయణమని, దక్షిణంగా సంచరించినప్పుడు దక్షిణాయమని అన్నారు. ఏడాదిలో 6నెలలు ఉత్తరాయణం.. 6నెలలు దక్షిణాయనం. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించి నప్పుడు ఉత్తరాయణం.. కర్కాటక రాశిలోకి ప్రవేశించి నప్పుడు దక్షిణాయనం ప్రారంభమవుతుంది. సంక్రమణం ప్రవేశించిన తరువాత మొదటి 6గంటల 49 నిముషములు పుణ్యకాలంగా, 2 గంటల 16 నిమిషములు అత్యంత పుణ్యకాలంగా శాస్త్రములందు చెప్పబడింది. ఆ సమయంలో స్నాన, దాన, జపాదులేవైనా అధిక ఫలితాలనిస్తాయి. ఆధ్యాత్మిక పరంగా ఉత్తరాయణం దేవతలకు పగలు అయితే, దక్షిణాయనం దేవతలకు రాత్రి కాలం. ఈ కాలంలో శ్రీమహావిష్ణువు యోగనిద్రలో ఉంటాడు. ఇలాంటి సమయంలో మనిషి ఎదుగుదలకు దైవశక్తి సాయం ఎంతో అవసరం. అందుకే దేవతల శక్తిని ప్రేరేపించడనికి ఈ కాలంలో ఉపాసనలు చేస్తారు. అందువల్ల ఇది ఉపాసన కాలం అయ్యింది. శ్రీహరి ఆషాడ శుద్ద ఏకాదశి రోజున యోగ నిద్రలోకి వెళ్లి కార్తీక శుద్ధ ఏకాదశి నాడు నిద్రలేస్తారు. ఈ సమయంలో యోగులు, మఠాధిపతులు చాతుర్మాస దీక్షను చేపడతారు. శాస్త్రీయంగా దక్షిణాయనంలో సూర్యకాంతి భూమి మీద తక్కువగా ప్రసరిస్తుంది. ఫలితంగా జీవులలో రోగ నిరోధకశక్తి క్షీణించి రోగాల బారిన పడతారు. వీటిని నిరోధించడానికి ఈ కాలంలో బ్రహ్మచర్యం, ఉపసాన, తరుచుగా ఉపవాసాలు, పూజలు, వ్రతాల పేరుతో పాటించే నియమాలు రోగనిరోధక శక్తిని పెంచి, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. ఎలా చూసిన దక్షిణాయనంలో చేసే జప, దాన, పూజలు ఆరోగ్యాన్ని, అధ్యాత్మిక అనుభూతుని ప్రసాదించడంతో పాటు పరమాత్మ పాదాలను చేరుస్తాయి. దక్షిణాయనంలో పిండ ప్రదానాలు, పితృ తర్పణాలు చేయడం, సాత్వికాహారం ఫలితాన్నిస్తాయి. ముఖ్యంగా దక్షిణాయనం లోనె పితృ దేవతలు తమ సంతానం ఇచ్చే శ్రాద్ధాలు, విశేష తర్పణాలను స్వీకరించేందుకు భూమిపైకి వస్తారని అంటారు. ఈ సమయంలోనే పితృదేవతారాధనకు సంబంధించిన మహాలయ పక్షాలు వస్తాయి. పితృదేవతలను సంతృప్తిపరిస్తే, వారి అను గ్రహంతో సంతానాభివృద్ధి జరుగుతుంది. శ్రాద్ధాదులు నిర్వహించక పోవడం కూడా సంతాన లేమికి ఒక కారణమని పెద్దలు పేర్కొంటారు. బతికుండగా తల్లిదండ్రుల సేవ, మరణించాక శ్రాద్ధాలు చేయడం విధి, ఎంతో ముఖ్యం, శుభప్రదం. పితృ రుణం తీర్చుకోవడానికి అది మార్గం. అంతేకాదు కని పెంచిన తల్లిదండ్రులకు అది ఒక కృతజ్ఞతా పూర్వక చర్య. ధ్యానం, మంత్ర జపాలు, సూర్యోదయానికి ముందే లేచి పవిత్ర నదుల్లో స్నానాలు, పిండ ప్రదానాలు, పితృ తర్పణాలు, సాత్వికాహారం (శాకాహారం) తీసుకోవడం, అవసరంలో ఉన్న వారికి దానం చేయడం, అన్నదానం, తిల (నువ్వుల ) దానం, వస్త్ర దానం, విష్ణు పూజ, విష్ణు సహస్రనామ పారాయణ, సూర్యరాధన, ఆదిత్య హృదయ పారాయణం చేస్తే అవి శరీరానికి, మనసుకు మేలు చేస్తాయని, పాపాలు తొలగి పోతాయని శాస్త్రాలు తెలుపుతున్నాయి. ఈ ఏడు జూలై 16న దక్షిణాయనం ప్రారంభం అయింది.

# ఎర్రగుంట్ల గ్రామానికి రైల్వే అండర్ పాస్ బ్రిడ్జ్ నిర్మించండి






మన గళండోన్ మండలం లో ఉన్న ఎర్రగుంట్ల గ్రామానికి రైల్వే గేటు పడితే నరకప్రాయంగా తయారు అవుతుంది అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు, ఉరి మొత్తానికి ఒకే దారి ఉండడం వలన అదికూడా రైల్వే గేటు ఉండడం వలన ప్రస్తుతం రైల్వే డబుల్ లైన్ కూడా అయినందువలన నిత్యం రైల్వే గెట్ పడుతుంది అత్యవసర పరిస్థితి లో ఆంబులెన్స్ రావాలన్న పోవాలన్నా గేట్ దాటాల్సిందే ఇంత అద్వానా పరిస్థితి లో ఉన్న మరో మార్గం లేకపోవడం తో దిక్కుతోచని పరిస్థితి లో గ్రామస్తులు ఉండిపోయారు, 11సంవత్సరాల సుపరిపాలన కార్యక్రమం కు బీజేపీ నాయకులు ఎర్రగుంట్ల గ్రామానికి వెళ్లగా అక్కడ గ్రామస్తులు వారి పరిస్థితి గురించి బీజేపీ నాయకులకు విన్నవించుకున్నారు, వెంటనే అండర్ పాస్ బ్రిడ్జ్ నిర్మాణం అయేలా చూడాలి అని కోరారు, వారు గారి దృష్టి కీ, స్థానిక గారి దృష్టి కీ తీసుకెళ్తాము అని, సమస్య పరిష్కారం చూపుతాము అన్నారు, ఈ కార్యక్రమం బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి, ఆర్మీ రామయ్య, హరినాయుడు, రామచంద్ర నాయుడు, ముదిరాజ్ లక్ష్మినారాయణ, బీజేపీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# యువకులు పై దాడి





మన గళండోన్ పట్టణంలోని చిగురుమానిపేటలో ఈరోజు బుధవారంఇద్దరు వ్యక్తులపై మరణాయుధాలతో విచక్షణ రహితంగా దాడి చేసిన స్థానికులు క్షత గాత్రులు లోకేష్, సంపత్ లకు తీవ్ర గాయాలు కావడంవలన ఏరియాప్రభుత్వ ఆసుపత్రి కి తరలింపు చికిత్స చేసిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలింపు పోలీసులుకేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



మనగళం, నందికొట్కూరు: సీఎం చంద్రబాబు నాయుడి జిల్లా పర్యటనను విజయవంతం చేద్దామని జిల్లా నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు. నందికొట్కూరు మండలం మల్యాల గ్రామంలో హంద్రీనీవా సుజల స్రవంతి ఎత్తిపోతల పథకానికి ఈనెల 17వ తేదీన సీఎం జలహారతి నిర్వహించి నీటిని విడుదల చేయనున్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జేసి విష్ణు చరణ్ లతో కలిసి మల్యాల గ్రామంలో పర్యటించారు. హెలిపాడ్, జలహారతి నిర్వహించే ప్రదేశం, సభాస్థలి తదితర ప్రాంతాను పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి ప్రజా ప్రతినిధులు, ప్రజలు వస్తారని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, వాహనాల పార్కింగ్ కు అనువైన ప్రదేశాలను ఏర్పాటు చేయాలన్నారు.

# ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి



**- జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్**

మనగళం, నంద్యాల : పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ సమావేశాన్ని జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ పరిశ్రమల యాజమాన్యాలు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని ఆదేశించారు. అందుకు ముందుగా డిస్ట్రిక్ట్ ఆఫ్ సైట్ ఎమర్జెన్సీ ప్లాన్ ను సిద్దంగా ఉంచుకోవాలన్నారు. అదే విధంగా పరిశ్రమల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించినప్పుడు సంబంధిత అధికారులను అందరూ పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓను జిఎం ను ఆదేశించారు. పరిశ్రమల్లో కాలం చెల్లిన అగ్నిమాపక పరికరాలను వినియోగించకుండా ఎప్పటికపుడు వాటిని పరిశీలిస్తూ ఉండాలన్నారు. అదే విధంగా ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు ఆటో అలారం, వర్క్ పర్మిట్ సిస్టమ్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని ఆదేశించారు. పరిశ్రమల శాఖ డిప్యూటీ ఇన్స్పెక్టర్ నారాయణ రెడ్డి పరిశ్రమల నియమ నిబంధనల మేరకు ఎన్ని నిర్వహిస్తున్నారు, అందులో పాటిస్తున్న భద్రతా ప్రమాణాల గురించి పూర్తి స్థాయిలో వివరించారు. అనంతరం ప్రమాద నివారణలో భాగంగా అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. సమావేశంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కిషోర్ రెడ్డి, జిల్లా విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖ, ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కోడుమూరు ధర్మపురి అయ్యప్పస్వామి ఆలయాన్ని సందర్శించి ఆధ్యాత్మికతను అలవరచుకోవాలని తెలియజేసిన ఎస్సై ఎర్రిస్వామి





మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో నిర్మాణంలో ఉన్న ధర్మపురి అయ్యప్పస్వామి ఆలయాన్ని బుధవారం కోడుమూరు ఎస్సై ఎర్రిస్వామి తన సతీమణి మౌనికతో కలిసి దర్శించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎస్సై దంపతులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిధులకు ఎస్ఎస్కే సమాజ్ మహిళ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం మహిళ సభ్యురాలు తదితరులు వారికి పూలమాలలు, శాలువాలు, చీరసారెలు సమర్పించి సత్కరించారు ఈ సందర్భంగా ఎస్సై ఎర్రిస్వామి మాట్లాడుతూ.. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా ఆధ్యాత్మికత వైపు మళ్లాలని సూచించారు. ఆలయ నిర్మాణం ఎంతో అద్భుతంగా, ప్రశాంతంగా ఉందని అభినందించారు. హిందూ సనాతన ధర్మం ఎంతో పవిత్రమైనదని, ప్రతిఒక్కరూ దీనివైపు నడవాలని ఎస్సై ఎర్రిస్వామి పిలుపునిచ్చారు. ఈ సందర్భన నూతన ఉత్తేజం నింపిందని తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నలుబోలు విజయ భాస్కర్ రెడ్డి, జీతూరి రవికుమార్, బండా నాగరాజు, ఏసీ రఘు, జొన్నలగడ్డ కిరణ్ కుమార్, మాదుగుండు రాఘవేంద్ర, అద్దుగల నాగేశ్వరరెడ్డి, కాటేగారి గోపి, కోట్రా అశోక్ కుమార్ శెట్టి, కరివేపాకుల బాలాజీ, ఆకుల ధనుంజయ, డమాం శేఖర్ పులుమామిడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం..




మన గళం : అనుమతులు లేని ఓలా ఎలక్ట్రిక్ షోరూమ్‌ల మూసివేతకు మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 450 షోరూమ్‌లు ఉన్నాయి. అయితే, 90 శాతం షోరూమ్‌లల్లో వాహనాల నిల్వకు సంబంధించిన అనుమతులు లేవని సమాచారం. వాహనాల విక్రయాల పరంగా ఓలా ఎలక్ట్రిక్‌కు మహారాష్ట్ర కీలకం. దేశంలో అధిక శాతం ఓలా ఈవీ టూవీలర్‌ల అమ్మకాలు మహారాష్ట్రలోనే నమోదయ్యాయి. అయితే, షోరూమ్‌లకు వాణిజ్య సర్టిఫికేట్, ఇతర అనుమతులు లేని కారణంగా ఓలా ఎలక్ట్రిక్ ఇక్కట్లు ఎదుర్కుంటున్నట్టు తెలుస్తోంది. ఈవీ మార్కెట్‌లో ఓలాకు ఇప్పటికే ఎదురుగాలులు వీస్తున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో కేవలం 60 వేల ఓలా ఎలక్ట్రిక్ వాహనాలే అమ్ముడుపోయాయి. మరోవైపు, టీవీఎస్, బజాజ్ వంటి సంస్థలు కూడా రంగంలోకి దిగడంతో ఎలక్ట్రిక్ మార్కెట్‌లో పోటీ తీవ్రమైంది. జూన్ నెల అమ్మకాల్లో ఈ రెండు సంస్థలు ఓలాను అధిగమించాయి. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ఓలా ఎలక్ట్రిక్ నష్టాలు రూ.347 కోట్ల నుంచి రూ.428 కోట్లకు పెరిగాయి. రెవెన్యూ కూడా దాదాపు రూ.828 కోట్లకు పడిపోయింది. అంతకుముందు ఏడాది లెక్కలతో పోలిస్తే ఇది దాదాపు 50 శాతం తక్కువ. ఓలా ఈవీ వాహనాల విక్రయాలు తగ్గడంతో పాటు ఇతర సంస్థల నుంచి పోటీ పెరగడం ఈ పరిస్థితికి కారణమని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. అయితే బ్లూమ్‌బర్గ్ అంచనా కంటే ఈసారి ఓలా ఎలక్ట్రిక్ నష్టాలు తక్కువగా ఉండటం సంస్థకు ఊరటనిచ్చే అంశం.

## క్రెడిట్ కార్డులే దిక్కు థింక్360.ఏఐ సర్వే వెల్లడి

మన గళం : దేశంలో క్రెడిట్ కార్డుల సంస్కృతి పెరిగిపోతోంది. చేతిలో చిల్లిగవ్వ లేక పోయినా.. జేబులో క్రెడిట్ కార్డు ఉంటే చాలు ఎడాపెడా ఖర్చు పెట్టేస్తున్నారు. బడా బాబులేగాక, చిరుద్యోగులు, స్వయం ఉపాధిలో ఉన్న వ్యక్తులకు సైతం ఇప్పుడు క్రెడిట్ కార్డు నిత్యావసరమైంది. థింక్ 360.ఏఐ అనే సంస్థ గత ఏడాది కాలంగా దాదాపు 20,000 మంది చిరుద్యోగులు, స్వయం ఉపాధిలో ఉన్న వ్యక్తుల ఆర్థిక ప్రవర్తనను సర్వే చేసి..ఈ మేరకు ఒక నివేదిక విడుదల చేసింది. చిరుద్యోగుల్లో నెలకు రూ.50,000 కంటే తక్కువ జీతం ఉన్న వారి ఖర్చుల తీరుతెన్నులను ఇందుకోసం పరిగణనలోకి తీసుకుంది.

సర్వే ముఖ్యాంశాలు నెలవారీ ఖర్చులను క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లిస్తున్న93 శాతం మంది చిరుద్యోగులు. స్వయం ఉపాధిలో ఉన్న వ్యకుల్లోనూ 85 శాతం మందికి నెలవారీ ఖర్చుల చెల్లింపులకు క్రెడిట్ కార్డులే గతి. 'బై నౌ పే లేటర్' (బీఎన్‌పీఎల్) విధానం పట్ల ఆకర్షితులైన 18 శాతం మంది స్వయం ఉపాధి వ్యక్తులు. అదే బాటలో 15% మంది చిరుద్యోగులు. గిగ్ వర్కర్లతో పాటు అందరికీ తప్పనిసరి అవసరంగా మారిన క్రెడిట్ కార్డులు, బీఎన్‌పీఎల్ విధానం. 2022-23 ఆర్థిక సంత్సరంలో కొత్తగా మంజూరు చేసిన వ్యక్తి గత రుణాల్లో 72 శాతం (సుమారు రూ.92,000 కోట్లు) వాటా ఫిన్‌టెక్ కంపెనీలదే.




## ప్రజల్ని పీల్చిపిప్పి చేస్తున్న పన్ను పోటు..!

మన గళం : కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు పన్నులతో ప్రజల్ని పీల్చిపిప్పి చేస్తున్నది. 11 ఏండ్ల క్రితం గద్దెనెక్కిన ఈ ప్రభుత్వ పెద్దలు.. పన్ను పోటును మరింత పదునెక్కించారు మరి. ఈ దశాబ్దానికిపైగా కాలంలో దేశంలో ప్రత్యక్ష పన్ను వసూళ్లు ఏకంగా 274 శాతం పెరిగిపోయాయంటే పన్నుల భారం ఏ స్థాయిలో ఎక్కువైందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కాంగ్రెస్ నేతృత్వంలోని గత యూపీఏ సర్కారు హయాంలో చివరి ఆర్థిక సంవత్సరమైన 2013-14లో రూ.7.22 లక్షల కోట్లుగా ప్రత్యక్ష పన్నుల వసూళ్లుంటే.. గత ఆర్థిక సంవత్సరం (2024-25) రూ.27.03 లక్షల కోట్లుగా ఉన్నాయి. కొత్త పన్ను విధానంతో.. : కొత్త ఆదాయ పన్ను విధానంతో పన్ను మినహాయింపులు, కోతలకు తావు లేకుండా చేశారని కేంద్ర ప్రభుత్వంపై పలువురు ఆర్థిక నిపుణులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పాత పన్ను విధానంలో సేవింగ్స్‌కు, పెట్టుబడులకు ప్రాధాన్యత ఉండేదని, దీంతో దేశం పొదుపు దిశగా నిర్మాణాత్మకంగా అడుగులేసిందని పేర్కొంటున్నారు. అయితే ప్రతీ బడ్జెట్‌లో పాత పన్ను విధానానికి స్వస్తి పలికేలా.. కొత్త పన్ను విధానంలోనే మార్పులు చేస్తున్నారని, ఇది సరికాదన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నారు. ఖజానాను నింపుకోవడానికి ప్రజలపై పన్నుల భారాన్ని మోపడం తగదని చెప్తున్నారు. నిజానికి వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు కూడా ఏటేటా పెరుగుతూపోతున్న సంగతి విదితమే. దీంతో అటు ప్రత్యక్ష, ఇటు పరోక్ష పన్నుల్ని ప్రజానీకం నుంచి సర్కారు పిండుకుంటున్నట్టవుతున్నది. రిఫండ్స్ విషయానికొస్తే.. : ఈ 11 ఏండ్లలో రిఫండ్స్ కూడా 474 శాతం పెరిగినట్టు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు చెప్తున్నది. 2013-14లో రూ.83,008 కోట్లుగా ఉన్న రిఫండ్స్.. 2024-25లో రూ.4,76,743 కోట్లుగా ఉన్నట్టు తేలింది. 2014 నుంచి ఇప్పటిదాకా చూసినైట్టైతే ఐటీ రిటర్న్ దాఖలుచేసేవారు 133 శాతం పెరిగారు. 2024-25లో 8.89 కోట్లకుపైగా ట్యాక్స్‌పేయర్స్ ఆదాయ పన్ను (ఐటీ) రిటర్నులను దాఖలు చేశారు. 2013-14లో 3.8 కోట్లుగానే ఉన్నారు. కాగా, గత 2024-25 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి జూలై 10 వరకు రిఫండ్స్ అనంతరం నికర ప్రత్యక్ష పన్నుల ఆదాయం రూ.73,893 కోట్లుగా ఉన్నది. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి జూలై 10దాకా రూ.1.02 లక్షల కోట్లుగా నమోదైంది. ప్రత్యక్ష పన్ను వసూళ్ల ఈసారి రూ.6.65 లక్షల కోట్లుగా, పోయినసారి రూ.6.44 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఏడాది క్రిందటితో పోల్చితే 3.17 శాతం పెరిగాయి.

## ముంబైలో అందుబాటులోకి టెస్లా తొలి షోరూం..

మన గళం : విద్యుత్‌తో నడిచే వాహన తయారీ సంస్థ టెస్లా ఎట్టకేలకు భారత్‌లో అడుగుపెట్టింది. తన తొలి ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ఆర్థిక రాజధాని ముంబైలో మంగళవారం ప్రారంభించింది. ఈ సందర్భంగా తన తొలి మాడల్ 'వై'ను ఆవిష్కరించింది. రూ.59.89 లక్షల ప్రారంభ ధరతో ఈ కారును అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా టెస్లా చీఫ్ ఇసాబెల్ ఫ్యాన్ మాట్లాడుతూ.. కస్టమర్లకు నూతన అనుభవాన్ని కల్పించాలనే ఉద్దేశంతో ముంబైలో ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను నెలకొల్పినట్టు, భవిష్యత్తుతో ముంబైతోపాటు ఢిల్లీలో నాలుగు చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలనుకుంటున్నట్టు చెప్పారు. వై మాడల్ ప్రత్యేకతలు : ప్రారంభ ధర రూ.59.89 లక్షలు, గరిష్ఠంగా రూ.67.89 లక్షలుగా నిర్ణయించింది. సింగిల్ చార్జింగ్‌తో 500 కిలోమీటర్లు రియర్-వీల్ మాడల్ ప్రయాణించనుండగా, లాంగ్-రేంజ్ రియర్ వీల్ మాడల్ 622 కి.మీ. చైనాలోని షాంఘై ప్లాంట్లో తయారైన ఈ మాడల్‌ను దిగుమతి చేసుకొని భారత్‌లో విక్రయిస్తున్నది. ఈ మాడల్‌ను ముందస్తు బుకింగ్ చేసుకున్న కొనుగోలుదారులకు ఈ ఏడాది మూడు, నాలుగో త్రైమాసికాల్లో డెలివరీ చేయనున్నది. తొలి దశలో ఢిల్లీ, ముంబై, గురుగ్రామ్‌లలో డెలవరీ చేయనున్నది.




## తగ్గిన పెట్రోల్, డీజిల్ ధరలు..!?

మన గళం : కొన్ని నగరాల్లో ధరలు చౌకగా మారగా, మరికొన్ని నగరాల్లో ధరలు ఖరీదైనవిగా మారాయి. ఇంటి నుండి బయలుదేరే ముందు ఖచ్చితంగా ఒకసారి పెట్రోల్, డీజిల్ ధరలను తనిఖీ చేయండి. అయితే ధరలు అన్ని ప్రాంతాల్లో తగ్గాయనుకుంటే పొరపాటు. ప్రపంచ మార్కెట్లో ముడి చమురు ధరలు స్వల్పంగా తగ్గడం భారతదేశ రిటైల్ మార్కెట్‌ను కూడా ప్రభావితం చేసింది. ప్రభుత్వ చమురు కంపెనీలు ప్రతిరోజు కు కొత్త పెట్రోల్, డీజిల్ ధరలను విడుదల చేశాయి. కొన్ని నగరాల్లో ధరలు చౌకగా మారగా, మరికొన్ని నగరాల్లో ధరలు ఖరీదైనవిగా మారాయి. ఇంటి నుండి బయలుదేరే ముందు ఖచ్చితంగా ఒకసారి పెట్రోల్, డీజిల్ ధరలను తనిఖీ చేయండి. అయితే ధరలు అన్ని ప్రాంతాల్లో తగ్గాయనుకుంటే పొరపాటు. తెలుగు రాష్ట్రాల్లో ధరలు యధివిధాగా కొనసాగుతున్నాయి. తగ్గిన ధరలు నోయిడాలో మాత్రమే. మరికొన్ని ప్రాంతాలలో స్వల్పంగా పెరిగాయి. చమురు కంపెనీల డేటా ప్రకారం.. నోయిడాలో పెట్రోల్ ధర లీటరుకు 18 పైసలు తగ్గి రూ.94.75కి,




డీజిల్ ధర 19 పైసలు తగ్గి రూ.87.78కి చేరుకుంది. అయితే, ఘజియాబాద్‌లో పెట్రోల్ ధర 19 పైసలు పెరిగి రూ.94.64కి, డీజిల్ ధర 21 పైసలు పెరిగి రూ.87.41కి చేరుకుంది.

## శ్రీ గణేష్ మహోత్సవ కేంద్ర కమిటీ సభ్యులు మొదటి సమావేశం:

మన గళం, డోన్, బుధవారం రోజు డోన్ వినాయక స్వామి దేవాలయం నందు శ్రీ గణేష్ మహోత్సవ కేంద్ర సమితి ఆధ్వర్యంలో మొదటి సమావేశం జరిగింది, ఈ సమావేశంలో 5 రోజులు జరిగే గణేష్ ఉత్సవాల విధి విధానాల గురించి చర్చించు కోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ మహోత్సవ కేంద్ర సమితి కార్యనిర్వహణ అధ్యక్షుడు సందు వెంకట రమణ, అధ్యక్షుడు ఫణి రాజ్, ప్రధాన కార్యదర్శి హనుమంతు రెడ్డి, ఉపాధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, బచ్చు చక్రి, ఈశ్వర్ నాయుడు, కార్యదర్శి ఉషా లక్ష్మి, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు తిమ్మారెడ్డి, శంకర్ రెడ్డి, రాజేష్ లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి రైతుకు పథకాలు అందేలా చూడాలి:

# మండల వ్యవసాయ అధికారి రవి ప్రకాష్

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండల కేంద్రంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో రైతు సేవా కేంద్రం సిబ్బందితో సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రవి ప్రకాష్ మాట్లాడుతూ బదిలీలు జరిగిన తర్వాత వచ్చిన కొత్త సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో ఏవోలతోపాటు ఆర్ఎస్కే సిబ్బంది పాల్గొన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయినందువల్ల బదిలీ పైన వచ్చిన వారు గ్రామంలో త్వరగా రైతులతో మమేకమై రైతులకు కావలసినటువంటి విత్తన, ఎరువు, పురుగుమందులు ,వారికి నాణ్యమైనవి అందేలాగా చూడాలని, రైతు సేవా కేంద్రాల్లో రసాయనిక ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. కౌలు రైతు కార్డులను కౌలు రైతులందరికీ అందేలాగా చూడాలని, పొలం పిలుస్తుంది కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించమని తెలిపారు. వ్యవసాయ, ఉద్యాన పథకాలను ప్రజలకు అందేలాగా చూడాలని. అన్నదాత సుఖీభవ పథకం అందరికీ అందేలాగా గ్రీవెన్స్ లో స్వీకరించాలని, పంట నమోదు కార్యక్రమం పై రైతులకు అవగాహన కల్పించాలని వెల్లడించారు. దీనితోపాటు కోడుమూరు మండలంలోని పులకుర్తి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది, ఏఈఓ లక్ష్మీనారాయణ, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## టాటా ఎలక్ట్రిక్ వాహనలపై భారీ ఆఫర్లు...

మన గళం : భారతదేశపు ప్రముఖ వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్, తమ ఎలక్ట్రిక్ వాహన శ్రేణిపై ఆకర్షణీయమైన రాయితీలను ప్రకటించింది. జూలై 2025 నెలకి ప్రత్యేకంగా అందించే ఈ ఆఫర్లలో భాగంగా, హారియర్ ఈవీ, నెక్సాన్ ఈవీ వంటి మోడళ్లపై గణనీయమైన తగ్గింపులు లభిస్తున్నాయి. విద్యుత్ వాహనాలను కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది ఒక సువర్ణావకాశం. డీలర్‌షిప్‌లు, ప్రాంతాలను బట్టి ఈ ఆఫర్లు మారవచ్చు. ఎక్స్ఛేంజ్ బోనస్, లాయల్టీ ప్రయోజనాలతో కూడిన ఈ రాయితీలు, దేశంలో ఈవీల విస్తరణకు మరింత ఊతం ఇస్తాయని టాటా మోటార్స్ ఆశిస్తుంది. ఈ ఆఫర్ల పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం. టాటా మోటార్స్, 2025 జూలై నెలకు గాను తమ ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రత్యేక రాయితీలను ప్రకటించింది. ఈ ఆఫర్లలో, సరికొత్త టాటా హారియర్ ఈవీకి రూ.1 లక్ష వరకు లాయల్టీ బోనస్ లభిస్తుంది. అయితే, ఈ గణనీయమైన తగ్గింపు కేవలం ఇప్పటికే టాటా ఈవీలు కలిగి ఉన్న వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుంది. ఇది ప్రస్తుతం టాటా ఈవీని ఉపయోగిస్తూ, మరో కొత్త టాటా ఈవీని కొనుగోలు చేయాలని భావిస్తున్న వారికి సంస్థ అందిస్తున్న ఒక ప్రత్యేక ప్రోత్సాహం. దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన టాటా నెక్సాన్ ఈవీపై రూ.30,000 వరకు డిస్కౌంట్ ఇస్తున్నారు. ఈ రాయితీలో ఎక్స్ఛేంజ్ బోనస్, లాయల్టీ ప్రయోజనాలు ఉంటాయి. అంతేకాకుండా, నెక్సాన్ ఈవీ కొనుగోలుదారులకు టాటా పవర్ ఛార్జింగ్ స్టేషన్లలో ఆరు నెలల పాటు (1,000 యూనిట్ల వరకు) ఉచిత పబ్లిక్ ఛార్జింగ్ సదుపాయం కూడా అందుబాటులో ఉంది. ఇది ఈవీ వినియోగదారులకు ఒక ముఖ్యమైన ప్రయోజనం. ఎంట్రీ-లెవల్ ఈవీ విభాగంలో, టాటా టియాగో ఈవీ లాంగ్ రేంజ్, టాటా పంచ్ ఈవీ మోడల్స్‌పై సైతం ఆకర్షణీయమైన ఆఫర్లు ఉన్నాయి. ఈ వాహనాలపై రూ.20,000 నగదు తగ్గింపు, అదనంగా రూ.20,000 ఎక్స్ఛేంజ్ బోనస్ అందిస్తున్నారు. అయితే, ఈ రెండు మోడల్స్‌కు ఉచిత పబ్లిక్ ఛార్జింగ్ ఆఫర్లు వర్తించవు. ఈ అన్ని రాయితీలు జూలై 2025 నెలకు మాత్రమే పరిమితం. డీలర్‌షిప్‌లు, ప్రాంతాన్ని బట్టి ఈ డిస్కౌంట్‌లు, ఇతర ప్రయోజనాలలో స్వల్ప మార్పులు ఉండవచ్చు. ఈ ప్రోత్సాహకాలతో, టాటా మోటార్స్ భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలను మరింతగా పెంచాలని, పర్యావరణహిత రవాణాను ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకుంది.




## అంబానీ సంచలన నిర్ణయం..!

మన గళం : దాదాపు 70 శాతం భారతీయ కుటుంబాలకు టీవీ ఉంది. కానీ 15 శాతం మందికి మాత్రమే కంప్యూటర్ ఉంది. జియోపీసీ కంప్యూటింగ్‌ను చౌకగా, సులభంగా చేయగలదు. ముఖ్యంగా గ్రామీణ, తక్కువ ఆదాయ కుటుంబాలకు ఉపయోగకరంగా ఉండనుంది. అలాగే రిలయన్స్... భారతదేశంలోని ప్రతి ఇంటికి కంప్యూటర్లను తీసుకువస్తామని హామీ ఇచ్చే జియోపీసీ సేవను ప్రారంభించడం ద్వారా రిలయన్స్ జియో మరో పెద్ద అడుగు వేసింది. ఈ సేవ జియో సెట్ టాప్ బాక్స్ ద్వారా పనిచేస్తుంది. అలాగే వెబ్ బ్రౌజింగ్, ఆన్‌లైన్ తరగతులకు హాజరు కావడం, ఆఫీస్ యాప్‌లను ఉపయోగించడం వంటి రోజువారీ కంప్యూటింగ్ పనుల కోసం రూపొందించారు. జియోపీసీ అంటే ఏమిటి..? : జియోపీసీ అనేది మీ టీవీని కంప్యూటర్‌గా మార్చే వర్చువల్ డెస్క్‌టాప్ సేవ. దీని కోసం మీకు జియో సెట్ టాప్ బాక్స్, అనుకూలమైన టీవీ, కీబోర్డ్-మౌస్ మాత్రమే అవసరం. జియోపీసీ మైక్రోసాఫ్ట్ కి ఓపెన్ సోర్స్ ప్రత్యామ్నాయమైన లైబర్ ఆఫీస్ వస్తుంది. మైక్రోసాఫ్ట్ యాప్‌లు స్థానికంగా మద్దతు ఇవ్వనప్పటికీ, మీరు వాటిని బ్రౌజర్ ద్వారా యాక్సెస్ చేయవచ్చు. కెమెరా, ప్రింటర్ వంటి పరికరాలకు ప్రారంభ దశలో మద్దతు లేదు. కానీ సిస్టమ్ ప్రాథమిక ఉపయోగం కోసం సిద్ధంగా ఉంది. జియోపీసీ ని ఎలా ఉపయోగించాలి..? : టీవీ, జియో సెట్ టాప్ బాక్స్ ఆన్ చేయండి. యాప్స్ విభాగానికి వెళ్లి జియోపీసీ యాప్‌ను ఓపెన్ చేయండి. యూఎస్‌బీ లేదా బ్లూటూత్ కీబోర్డ్-మౌస్‌ను సెట్ టాప్ బాక్స్‌కు కనెక్ట్ చేయండి. జియోపీసీ ఖాతాను సెటప్ చేసి మీ వివరాలను పూరించండి. "ఇప్పుడే ప్రారంభించు" పై క్లిక్ చేయడం ద్వారా జియోపీసీ ని ఉపయోగించడం ప్రారంభించండి. ఎంత ఖర్చవుతుంది..? : జియోపీసీని ఉపయోగించడానికి కస్టమర్లు జియో సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను ఎంచుకోవచ్చు లేదా రూ. 5,499 వన్-టైమ్ ఫీజు చెల్లించడం ద్వారా దాన్ని యాక్సెస్ చేయవచ్చు. ప్రస్తుతం ఈ సేవ ఉచిత ట్రయల్ అందించనుంది. ఈ సేవతో రిలయన్స్ జియో మరోసారి తన వ్యవస్థను బలోపేతం చేస్తోంది. జియో ఈ చర్య డిజిటల్ ఇండియా, రిమోట్ వర్కింగ్/లెర్నింగ్‌ను కూడా వేగవంతం చేస్తుంది. ఎవరు ప్రయోజనం పొందుతారు..? : టెక్ క్రంచ్ నివేదిక ప్రకారం.. జియో తన 488 మిలియన్ల వినియోగదారులను మరింత పెంచుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. కంప్యూటర్ యాక్సెస్ చాలా తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఈ సేవ గేమ్-ఛేంజర్‌గా ఉంటుందని కౌంటర్ పాయింట్ రీసెర్చ్‌కు చెందిన తరుణ్ పాఠక్ అన్నారు. దాదాపు 70 శాతం భారతీయ కుటుంబాలకు టీవీ ఉంది. కానీ 15 శాతం మందికి మాత్రమే కంప్యూటర్ ఉంది. జియోపీసీ కంప్యూటింగ్‌ను చౌకగా, సులభంగా చేయగలదు. ముఖ్యంగా గ్రామీణ, తక్కువ ఆదాయ కుటుంబాలకు ఉపయోగకరంగా ఉండనుంది.

గురువారం
17 - 07 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక



## క్రేజీ బ్యూటీ సమంతకు చిరుతో నటించే అవకాశం చేజారిపోయిందంట..?

మన గళం : మెగాస్టార్ చిరంజీవి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఆయన ఎలాంటి సపోర్టు లేకుండా చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చి, తన స్వయం కృషితో స్టార్‌గా నిలిచారు. ఇక చిరుతో నటించాలని చాలా మంది నటీనటులు అనుకుంటారు. కనీసం ఆయన సినిమాలో చిన్న పాత్ర అయినా సరే చాలా సంతోషంగా చేస్తుంటారు. అయితే టాలీవుడ్ స్టార్ , క్రేజీ బ్యూటీ సమంతకు కూడా చిరుతో నటించే అవకాశం వచ్చినట్లే వచ్చి చేజారిపోయిందంట. ఇంతకీ ఆ సినిమా ఏది అంటే? టాలీవుడ్ స్టార్ బ్యూటీ సమంత రూత్ ప్రభు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ అమ్మడు ఏమాయ చేశావే అనే లవ్ స్టోరీ మూవీతో తెలుగు వెండితెరకు పరిచయం అయ్యింది. ఈ మూవీలో ఈ అమ్మడు నటనకు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. జెస్సీ పాత్రలో ఈ ముద్దుగుమ్మ ప్రతి ఒక్క కుర్రకారు మనసు దోచుకుంది. అయితే ఈ మూవీ రిలీజై జూలై18 నాటికి 15 ఏళ్లు పూర్తి చేసుకుంటుంది. ఈ క్రమంలోనే ఈ



మూవీకి సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ నెట్టింట తెగ వైరల్ అవుతుంది. అది ఏమిటంటే? ఓ ఇంటర్వ్యూలో గౌతమ్ మేనన్ ఏమాయ చేశావే మూవీపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. అది ఏమిటంటే? ఈ మూవీలో చిరంజీవి కూడా నటించేవారంట. కానీ కొన్ని కారణాల వలన ఆయన ఈ సినిమాను రిజక్ట్ చేశాడంట. ఆమె మాట్లాడుతూ.. మొదటగా ఈ సినిమా మహేష్ బాబుతో తీయాలి అనుకున్నాను, అంతే కాకుండా ఈ సినిమాలో గెస్ట్ పాత్రలో చిరంజీవి కనిపించేలా ప్లాన్ చేశాను. క్లైమాక్స్ లో చిరంజీవి హీరోయిన్ పెళ్లి వేరేవాళ్లతో జరుగుతుందని తెలిసి, హీరోని హెలికాప్టర్ లో ఎక్కించుకొని పెళ్లి దగ్గరకు తీసుకెళ్లి హీరో,హీరోయిన్ ని కలుపుతాడు.ఇలా గెస్ట్ రోల్ ప్లాన్ చేశాను. కానీ ఈ మూవీని చిరు రిజక్ట్ చేశాడంట. ఒక వేళ చిరంజీవి ఈ సినిమా చేసి ఉంటే, సమంతకు తన ఫస్ట్ సినిమానే చిరంజీవితో నటించే అవకాశం వచ్చేదని అంటున్నారు ఈ ముద్దుగుమ్మ ఫ్యాన్స్ . అలా చిరు, సమంత కాంబోలో ఈ సినిమా మిస్సైందంట. ప్రస్తుతం దీనికి సంబంధించిన న్యూస్ నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ఇక ఏమాయ చేశావే మూవీ రిలీజై బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. కాగా, ఈ మూవీ రీరిలీజ్ కానుంది. దీంతో అభిమానుల ఆనందం గురించి ఎంత చెప్పినా తక్కువే.

## కుర్రాళ్లను కవ్వించిన నటి గుర్తుందా..?



మన గళం : అప్పట్లో సినిమాల్లో తమ అందచందాలతో ఆకట్టుకున్న హీరోయిన్స్ చాలా మంది ఇప్పుడు కనిపించకుండా పోయారు. ఒకప్పుడు వరుస సినిమాలతో బిజీగా ఉన్న నటీమణులు చాలా మంది ఇప్పుడు సినిమాలకు దూరంగా ఉంటున్నారు. అలాంటి వారిలో ఈ అమ్మడు ఒకరు. ఆమె పేరు అపూర్వ.. సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్ లుగా మంచి క్రేజ్ తెచ్చుకున్నవారు చాలా మంది ఉన్నారు. సినిమాలో కనిపించేది కొంత సేపే అయినా చాలా మంది తమ నటనతో ప్రేక్షకులకు దగ్గరవుతూ ఉంటారు. వైవిధ్యమైన పాత్రలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ఉంటారు. సురేఖ వాణి, హేమలతో పాటు చాలా మంది క్యారెక్టర్ ఆర్టిస్ట్ లుగా మంచి క్రేజ్ తెచ్చుకున్నారు. వారిలో అపూర్వ ఒకరు. నటి అపూర్వ చాలా మందికి తెలిసిన నటే.. అల్లరి సినిమాతో ప్రేక్షకులకు పరిచయం అయ్యింది నటి అపూర్వ. ఆ సినిమాలో ఆమె హీరో తల్లిగా నటించింది. వయసు చిన్నదే అయినప్పటికీ ఆమె అల్లరి నరేష్ తల్లిపాత్రలో నటించి మెప్పించింది. పశ్చిమ గోదావరి జిల్లా, దెందులూరు గ్రామంలో జన్మించింది ఈ నటి. ఇక ఇండస్ట్రీలో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. వ్యాంప్ పాత్రలు కూడా పోషించింది అపూర్వ. నటనతో పాటూ తన అందంతోనూ ఆకట్టుకుంది అపూర్వ. 'రెడీ' 'సీమటపాకాయ్' 'అఖిల్' 'డేంజర్' 'హరే రామ్' 'సన్ ఆఫ్ సత్యమూర్తి' ఇలా చాలా సినిమాల్లో నటించారు ఈ యాక్ట్రెస్. ఇక ఇప్పుడు అపూర్వ సినిమాలు తగ్గించారు. ఒకప్పుడు క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా ఫుల్ బిజీగా ఉన్న అపూర్వ ఇప్పుడు అడపాదడపా సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఆమె సోషల్ మీడియతో అభిమానులకు టచ్ లో ఉంటున్నారు. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటున్నారు అపూర్వ. ఆమె ఇప్పుడు ఎలా ఉన్నారో చూడటానికి నెటిజన్స్ గూగుల్ ను తెగ గాలిస్తున్నారు. ఈ క్రమంలోనే ఫోటోలు కొన్ని సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇప్పటికీ తరగని అందంతో అభిమానులను కవ్విస్తున్నారు అపూర్వ

## సూపర్ స్టార్ రజనీకాంత్ రేంజ్ అలాంటిది మరి..!



మన గళం : సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తోన్న లేటెస్ట్ సినిమా 'కూలీ'. ఇందులో రజనీతో పాటు నాగార్జున, ఉపేంద్ర, ఆమిర్ ఖాన్, శ్రుతి హాసన్, సౌబిన్ షాహిర్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సినిమా ఆగస్టు 15న విడుదల కానుంది. ఇప్పుడు ఈ సినిమా %ాు% హక్కులు భారీ మొత్తానికి అమ్ముడయ్యాయి. సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రస్తుత వయసు సుమారు 74 ఏళ్లు. అయినప్పటికీ ఆయన క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు. రజనీ సినిమాలు మొదటి రోజే కోట్లాది రూపాయలను తెచ్చిపెడుతున్నాయి. బాక్సాఫీస్ రికార్డులు బద్దలు కొడుతున్నాయి. అందుకే రజనీ సినిమాలను కొనడానికి %ాు%లు క్యూలో నిలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో రజనీకాంత్ 'కూలీ' సినిమా విడుదల కానుంది. లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా భారీ అంచనాలు ఉన్నాయి. సినిమా విడుదలకు కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉండగా, అంతకు ముందే ఈ మూవీ ఓటీటీ హక్కులు భారీ మొత్తానికి అమ్ముడయ్యాయి. కూలీ' సినిమాను ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ కొనుగోలు చేసినట్లు సమాచారం. ఇందుకోసం ఏకంగా రూ. 120 కోట్లు చెల్లించినట్లు సమాచారం. అయితే 'కూలీ' సినిమాను అమెజాన్ ప్రైమ్ మొదట నేరుగా స్ట్రీమింగ్ చేస్తుందా లేదా అద్దె ప్రాతిపదికన ప్రసారం చేస్తుందా అనేది క్లారిటీ రావాల్సి ఉంది. అండర్ వరల్డ్ కి, ఒక సామాన్యుడికి మధ్య జరిగే పోరాటం ఆధారంగా 'కూలీ' సినిమా తెరకెక్కిందని ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాలో అక్కినేని నాగార్జున రోల్ ఏంటన్నది ఇంకా క్లారిటీ రాలేదు.

## టాలీవుడ్ హీరోలపై జెనీలియా ప్రశంసల వర్షం..







మన గళం : 'బాయ్స్' సినిమాతో తెలుగు సినీ ప్రపంచంలో అడుగుపెట్టి, 'బొమ్మరిల్లు' హాసినిగా ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన అందాల తార జెనీలియా. బొమ్మరిల్లు చిత్రం ఆమెని తెలుగు ప్రేక్షకులకి చాలా దగ్గర చేసింది. 'సత్యం', 'సై', 'హ్యాపీ' వంటి చిత్రాలలో నటనపరంగా ఎంతగానో ఆకట్టుకుంది. ఆ తరువాత 'ఢీ', 'రెడీ', 'కొత్త బంగారు లోకం' వంటి హిట్ చిత్రాల్లో నటించిన జెనీలియా, తన కెరీర్ పీక్‌లో ఉండగానే సినిమాలకు గుడ్‌బై చెప్పేసి వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యత ఇచ్చింది. 2012లో వచ్చిన 'నా ఇష్టం' సినిమా తర్వాత వెండితెరకు దూరమైంది. బాలీవుడ్ నటుడు రితీష్ దేశ్‌ముఖ్‌ను పెళ్లి చేసుకుని కొన్నేళ్ల పాటు వైవాహిక జీవితానికి ఎక్కువ ప్రధాన్యత ఇచ్చింది. ఇప్పుడు తిరిగి నటనపై దృష్టి పెట్టింది. ఇటీవల అమీర్ ఖాన్‌తో కలిసి 'సితారే జమీన్ పర్' అనే చిత్రంలో ముఖ్య పాత్ర పోషించిన జెనీలియా, ప్రస్తుతం 'జూనియర్' అనే సినిమాతో అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా ఆమె ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటి నుంచి నేను ప్రాధాన్యత ఉన్న పాత్రలకే సైన్ చేస్తాను. అవసరమైతే ఆ పాత్రల కోసం ఆడిషన్స్ ఇచ్చేందుకు కూడా సిద్ధం అంటూ జెనీలియా పేర్కొంది. ఇండస్ట్రీలోకి రావడం బొమ్మరిల్లులో హాసినిగా, హ్యాపీలో మధుమతిగా పాత్రలు చేయడం, ప్రేక్షకుల నుంచి విశేషమైనటువంటి అభిమానాలు పొందడం నాకు ఒక డ్రీమ్ లాగా అనిపిస్తుంది. ఇక టాలీవుడ్ హీరోలు రామ్ చరణ్, ఎన్టీఆర్, బన్నీ నా ఫ్రెండ్స్. చాలా అద్భుతమైన ప్రతిభ ఉన్న హీరోలు వారు. ఇప్పుడు వారిని సూపర్ స్టార్స్ గా చూస్తుంటే చాలా ఆనందంగా అనిపిస్తుంది. ఎన్టీఆర్ చాలా గొప్ప నటుడు. మూడు పేజీల డైలాగ్ కూడా ఒకేసారి చెప్పేస్తాడు. అలాంటి నటుడిని ఇంతవరకు చూడలేదు. ఇక రామ్ చరణ్ కూడా అద్భుతమైన నటుడు అని ప్రశంసించిన జెనీలియా.. ఆర్ఆర్ఆర్ చిత్రంలో అద్భుతంగా ప్రదర్శన కనబరిచినట్టు పేర్కొంది. ఇక అల్లు అర్జున్‌లో మంచి ఎనర్జీ ఉంటుందని స్పష్టం చేసింది ఈ ముద్దుగుమ్మ. ఇక రితేష్ తో మజిలీ రీమేక్ చేశాను. అది అద్భుతమైన విజయాన్ని ఇచ్చింది. మరో మంచి లవ్ స్టోరీ కుదిరితే సినిమా చేయాలని ఆలోచన అయితే ఉంది అని పేర్కొంది జెనీలియా.




# 2028 ఒలింపిక్స్ క్రికెట్ షెడ్యూల్ విడుదల
## జూలై 12 నుంచి 29 వరకు మ్యాచ్‌లు





మన గళం : క్రికెట్‌కు లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో చోటు కల్పించిన నిర్వాహకులు.. జెంటిల్మన్ గేమ్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను మంగళవారం ప్రకటించారు. 2028 జూలై 12న క్రికెట్ మ్యాచ్‌లు టీ20 ఫార్మాట్లో మొదలవుతాయి. జూలై 20, 29 తేదీల్లో మెడల్ మ్యాచ్‌లు జరుగుతాయి. పురుషులు, మహిళల విభాగాల నుంచి మొత్తం 12 జట్లు స్వర్ణ, రజత, కాంస్య పతకాల కోసం పోటీపడతాయి. మ్యాచ్‌లన్నీ లాస్ ఏంజెల్స్‌కు 50 కిలోమీటర్ల దూరంలోని పొమెనా నగరంలో జరుగుతాయి. తొలిసారి, చివరిసారిగా 1900 పారిస్ ఒలింపిక్స్‌లో క్రికెట్ పోటీలు జరిగాయి. ఆ క్రీడల్లో రెండు జట్లు మాత్రమే పోటీపడ్డ రెండ్రోజుల మ్యాచ్‌లో బ్రిటన్‌ను ఓడించి ఫ్రాన్స్ స్వర్ణం గెలిచింది. మళ్లీ ఇన్నేళ్ల తర్వాత జెంటిల్మన్ గేమ్‌కు విశ్వక్రీడల్లో ప్రాతినిథ్యం దక్కింది. 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌తో పాటు బేస్‌బాల్/సాఫ్టబాల్, ఫ్లాగ్ ఫుట్‌బాల్, లాక్రోస్ (సిక్సెస్), స్క్వాష్ క్రీడలకు కూడా అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.

# కింగ్ ఛార్లెస్ ప్రశ్నకు గిల్ స్పందిస్తూ..



మన గళం : ప్రస్తుతం ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న భారత పరుషుల, మహిళల జట్ల ఆటగాళ్లు బ్రిటన్ రాజు ఛార్లెస్–3ని మర్యాదపూర్వకంగా కలిశారు. క్లారెన్స్ హౌస్ గార్డెన్‌లో మంగళవారం ఇరు జట్ల ఆటగాళ్లు ఆయనతో కలిసి గ్రూప్ ఫొటో దిగారు. ఈ సందర్భంగా ఆయన పలువురు ఆటగాళ్లతో సరదాగా ముచ్చటించారు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్, పేసర్ జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్, ప్రసిద్ధ్ తదితర ఆటగాళ్లతో మాట్లాడారు. ఇక, తాజాగా లార్డ్స్ మైదానంలో ఇంగ్లండ్, భారత్ జట్ల మధ్య జరిగిన మూడో టెస్ట్ మ్యాచ్ హైలెట్స్ తాను చూసినట్టు ఆటగాళ్లకు కింగ్ చెప్పారు. ఈ సందర్భంగా టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ను గేమ్ గురించి ప్రశ్నించారు. 'మ్యాచ్‌లో చివరి బ్యాటర్ అలా దురదృష్టవశాత్తూ అవుట్ కావడం ఎలా అనిపించిందని గిల్'ను అడిగారు. కింగ్ ప్రశ్నకు గిల్ స్పందిస్తూ.. అది చాలా దురదృష్టకరమని, తర్వాతి రెండు మ్యాచ్‌ల్లో రాణిస్తామని భావిస్తున్నామని బదులిచ్చాడు. అలాగే భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్‌తో కూడా కింగ్ మాట్లాడారు. కింగ్ ఎంతో స్నేహపూర్వకంగా సంభాషించారని హర్మన్ ప్రీత్ పేర్కొంది. లార్డ్స్‌లో జరిగిన మూడో టెస్ట్ మ్యాచ్‌లో టీ బ్రేక్ తర్వాత స్పిన్నర్ బషీర్ వేసిన బంతిని సిరాజ్ బ్యాక్‌ఫుట్‌తో డిఫెన్స్ ఆడాడు. కింద పడిన బంతి సిరాజ్ ప్యాడ్స్ పక్కనుంచి వెళ్లి లెగ్ స్టంప్‌ను తాకింది. సిరాజ్ గమనించేలోపే బెయిల్స్ కూడా కిందపడిపోయాయి. దీంతో సిరాజ్ దిగ్భ్రాంతికి గురయ్యాడు. ఇంగ్లండ్ ఆటగాళ్లు, ఫ్యాన్స్ సంబరాలు మిన్నంటాయి. సిరాజ్ దురదృష్టవశాత్తూ అవుట్ కాకుండా ఉండుంటే ఫలితం మరోలా ఉండేదేమో.

# ఫార్వర్డ్స్ రాణించినా.. భారత ఏ జట్టుకు షాకిచ్చిన ఇంగ్లండ్



మన గళం : యూరప్ పర్యటనను విజయంతో ఆరంభించిన భారత హాకీ 'ఏ' జట్టుకు వరుసగా రెండో ఓటమి ఎదురైంది. మంగళవారం ఆద్యంతం ఉత్కంఠగా జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ చేతిలో 2–3తో ఓటమి పాలైంది యంగ్ ఇండియా. ఫార్వర్డు ఆటగాళ్లు మణిందర్ సింగ్, ఉత్తమ్ సింగ్ చెరో గోల్‌తో ప్రత్యర్థిని కంగారెత్తించారు. కానీ, ఆఖర్లో ఇంగ్లండ్ ప్లేయర్లు దూకుడుగా ఆడి నిర్ణయాత్మక గోల్ సాధించారు. దాంతో, యువ భారత జట్టుకు షాక్ తప్పలేదు. 'యూరప్ పర్యటన ఆరంభంలో మేము మూడు అద్భుత విజయాలు సాధించాం. కానీ, వరుసగా రెండు ఓటములు ఎదురయ్యాయి. టోర్నీ జరుగుతున్న కొద్దీ మాకు కఠినమైన ప్రత్యర్థులు ఎదురవుతారనే విషయం మాకు తెలుసు. ఇకపై ఒక్కో మ్యాచ్ గెలవడంపై దృష్టి పెడుతాం. తదుపరి మూడు మ్యాచులు ఆడాల్సి ఉంది. రెండు బలమైన జట్లను ఢీకొనబోతున్నాం' అని ఇంగ్లండ్‌పై ఓటమి అనంతరం కోచ్ శివేంద్ర సింగ్ వెల్లడించాడు. గురువారం బెల్జియంతో, జూలై 18న నెదర్లాండ్స్‌తో భారత ఏ జట్టు తలపడనుంది.

# వన్డే సిరీస్‌పై భారత్, ఇంగ్లండ్ నజర్..

మన గళం : భారత మహిళల క్రికెట్ జట్టు మరో కీలక పోరుకు సిద్ధమైంది. ఇప్పటికే తొలిసారి టీ20 సిరీస్ గెలిచి కొత్త చరిత్ర లిఖించిన టీమ్‌ఇండియా.. వన్డే సిరీస్‌లోనూ అదే జోరును కొనసాగించాలని చూస్తున్నది. బుధవారం ఇరు జట్ల మధ్య సౌతాంప్టన్ వేదికగా తొలి వన్డే పోరు జరుగనుంది. స్వదేశం వేదికగా జరిగే ప్రతిష్టాత్మక వన్డే ప్రపంచకప్ టోర్నీకి ముందు ఇంగ్లండ్‌పై సిరీస్ గెలువాలన్న పట్టుదలతో హర్మన్‌ప్రీత్‌కౌర్ సారథ్యంలోని టీమ్‌ఇండియా కనిపిస్తున్నది. ఇటీవల శ్రీలంక, దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌లను దక్కించుకున్న భారత్ అదే జోష్‌తో ఇంగ్లిష్ టీమ్‌ను ఓడించాలని కసితో ఉన్నది.

# పరుగులు... వికెట్లు తీయడంలో భారత్-ఇంగ్లాండ్ ధీరులు..



మన గళం : భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో మూడు మ్యాచ్‌లు ముగిశాయి. ఈ మూడు మ్యాచ్‌లలోనూ అనేక ఉత్కంఠభరితమైన మలుపులు కనిపించాయి. ప్రస్తుతం, సిరీస్‌లో ఇంగ్లాండ్ 2–1 ఆధిక్యంలో ఉంది. ప్రస్తుతం, సిరీస్‌లో ఇంగ్లాండ్ 2–1 ఆధిక్యంలో ఉంది. సిరీస్‌లో అత్యధిక పరుగులు సాధించిన బ్యాట్స్‌మెన్‌గా భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నిలిచాడు. ఇప్పటివరకు అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ మహ్మద్ సిరాజ్. అతను ఇప్పటివరకు 13 వికెట్లు పడగొట్టాడు. ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. మొదటి రెండు టెస్టుల్లో పరుగుల వర్షం కురిసింది. కానీ లార్డ్స్ టెస్ట్‌కు వచ్చేసరికి భారత జట్టు ఐదవ రోజు ఒక్కో పరుగు కోసం పోరాడాల్సి వచ్చింది. ఈ సిరీస్‌లో అత్యధిక పరుగులు సాధించిన టాప్–5 బ్యాట్స్‌మెన్‌లలో నలుగురు భారత ఆటగాళ్లే ఉండటం విశేషం. అలాగే, అత్యధిక వికెట్లు తీసిన టాప్–2 బౌలర్లు కూడా భారతీయులే. భారత్–ఇంగ్లాండ్ సిరీస్‌లో అత్యధిక పరుగులు సాధించిన బ్యాట్స్‌మెన్‌గా భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నిలిచాడు. ఇప్పటివరకు అతను 6 ఇన్నింగ్స్‌లలో 101.17 సగటుతో 607 పరుగులు చేశాడు. ఈ 6 ఇన్నింగ్స్‌లలో గిల్ బ్యాట్ నుంచి మూడు సెంచరీలు వచ్చాయి. రెండో స్థానంలో భారత బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ ఉన్నాడు. అతను రెండు సెంచరీలు, రెండు హాఫ్ సెంచరీలు సహా 425 పరుగులు సాధించాడు. ఇంగ్లాండ్ తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా జామీ స్మిత్ నిలిచాడు, అతను ఇప్పటివరకు 415 పరుగులు చేశాడు. అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌ల జాబితాలో నాలుగో స్థానంలో కేఎల్ రాహుల్ (375), ఐదో స్థానంలో రవీంద్ర జడేజా (327) ఉన్నారు. ఇక టెస్ట్ సిరీస్‌లో ఇప్పటివరకు అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ మహ్మద్ సిరాజ్. అతను ఇప్పటివరకు 13 వికెట్లు పడగొట్టాడు. 12 వికెట్లతో రెండో స్థానంలో జస్ప్రీత్ బుమ్రా ఉన్నాడు. బుమ్రా బౌలింగ్ సగటు సిరాజ్ కంటే చాలా మెరుగ్గా ఉంది. ఈ సిరీస్‌లో ఇంగ్లాండ్ తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ బెన్ స్టోక్స్, అతను 11 వికెట్లు పడగొట్టాడు. నాల్గో, ఐదో స్థానాలలో ఆకాశ్‌దీప్, జోష్ టంగ్ ఉన్నారు. వీరిద్దరూ కూడా 11 వికెట్లు తీశారు.

# బీసీసీఐ కీలక ప్రకటన..!



మన గళం భారత క్రికెట్ దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ నుండి సడన్‌గా రిటైర్ అవ్వడం అందరినీ షాక్‌కు గురిచేసింది. దీనితో వారి భవిష్యత్తుపై రకరకాల ఊహాగానాలు మొదలయ్యాయి. ముఖ్యంగా, 2027లో జరగబోయే ప్రపంచ కప్‌లో ఈ ఇద్దరు స్టార్ ప్లేయర్లు ఆడతారా, లేదా అనే ప్రశ్న అభిమానుల మదిలో మెదిలింది. దీనిపై భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఒక స్పష్టమైన ప్రకటన విడుదల చేసింది. బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా ఈ ఇద్దరు ఆటగాళ్ల భవిష్యత్తుపై వివరణ ఇచ్చి, అభిమానుల సందేహాలకు తెరదించారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ నుండి తప్పుకున్న తర్వాత వారి భవిష్యత్తుపై వస్తున్న వార్తలపై బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా లండన్‌లో మీడియాతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ.. రోహిత్, విరాట్ ఇద్దరూ 2027 ప్రపంచ కప్‌లో ఆడటానికి రెడీగా ఉన్నారు, వారు వన్డే క్రికెట్‌కు అందుబాటులో ఉన్నారని తెలిపారు. "రోహిత్, విరాట్ లేని లోటు మాకు కనిపిస్తోంది. కానీ, టెస్ట్ క్రికెట్ నుండి రిటైర్ అవ్వాలనేది వారి వ్యక్తిగత నిర్ణయం" అని ఆయన అన్నారు. రాజీవ్ శుక్లా మాట్లాడుతూ.. బీసీసీఐకి ఒక స్పష్టమైన విధానం ఉందని, దాని ప్రకారం ఏ ఆటగాడికి ఎప్పుడు, ఏ ఫార్మాట్ నుండి రిటైర్ అవ్వాలని చెప్పదని అన్నారు. రిటైర్మెంట్ అనేది పూర్తిగా ఆటగాళ్లపై ఆధారపడి ఉంటుంది. టెస్ట్ ఫార్మాట్ నుండి తప్పుకోవాలనే నిర్ణయం కూడా ఈ ఇద్దరు ఆటగాళ్లే తీసుకున్నారని ఆయన స్పష్టం చేశారు. విరాట్ కోహ్లీ వయసు ప్రస్తుతం 36 ఏళ్లు. కోహ్లీ తన కెరీర్‌లో 302 వన్డే మ్యాచ్‌లు ఆడి 14181 పరుగులు సాధించాడు. ఇందులో 51 సెంచరీలు, 74 అర్ధ సెంచరీలు ఉన్నాయి. వన్డే క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన బ్యాట్స్‌మెన్ గా కోహ్లీ ప్రపంచ రికార్డు సృష్టించారు. అలాగే, కోహ్లీ 123 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 9230 పరుగులు, 125 టీ20 మ్యాచ్‌లు ఆడి 4188 పరుగులు సాధించారు.

రోహిత్ శర్మ వయసు ప్రస్తుతం 37 ఏళ్లు. రోహిత్ శర్మ 273 వన్డే మ్యాచ్‌లు ఆడి 11168 పరుగులు సాధించాడు. ఇందులో 32 సెంచరీలు, 58 అర్ధ సెంచరీలు ఉన్నాయి. వన్డే క్రికెట్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు (264) సాధించిన రికార్డు రోహిత్ పేరిట ఉంది. రోహిత్ 67 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 4301 పరుగులు, 159 టీ20 మ్యాచ్‌లు ఆడి 4231 పరుగులు చేశారు. రోహిత్ కెప్టెన్‌గా భారత జట్టుకు 2024 టీ20 ప్రపంచ కప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్స్‌ను అందించాడు.

# శ్రీలంక క్రికెట్ లెజెండ్ సనత్ జయసూర్య భార్యతో ఏకంగా ప్రైవేట్ వీడియో లీక్..!



మన గళం : శ్రీలంక క్రికెట్ లెజెండ్ సనత్ జయసూర్య వ్యక్తిగత జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. మూడు పెళ్లిళ్లు విఫలమవ్వడం, మూడో భార్య ప్రైవేట్ వీడియో లీక్ చేశాడని ప్రచారం జరుగుతోంది. జయసూర్య 110 టెస్టుల్లో 6973 పరుగులు, 445 వన్డేల్లో 13430 పరుగులు చేశారు. వన్డేల్లో 28 సెంచరీలు చేసి, అంతర్జాతీయ క్రికెట్‌లో మొత్తం 440 వికెట్లు తీశారు.



శ్రీలంక మాజీ కెప్టెన్, ప్రపంచ క్రికెట్‌లో సంచలనం సృష్టించిన సనత్ జయసూర్య పేరు తెలియని వారుండరు. తన విధ్వంసక బ్యాటింగ్‌తో క్రికెట్ ప్రపంచాన్ని కొత్త పుంతలు తొక్కించాడు. అలాగే, తన స్పిన్ బౌలింగ్‌తో ఎన్నో కీలక వికెట్లు తీసి జట్టుకు విజయాలు అందించాడు. 1996లో శ్రీలంక ప్రపంచ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. అయితే, ఆయన క్రికెట్ కెరీర్ ఎంత గొప్పగా ఉందో, ఆయన వ్యక్తిగత జీవితం అంతగా గందరగోళంగా ఉంది. 56 ఏళ్ల జయసూర్య మూడు పెళ్లిళ్లు చేసుకున్నారు. కానీ, ఆ మూడు బంధాలు విఫలమయ్యాయి. ముఖ్యంగా, మూడో భార్యతో ఆయనకు ఎదురైన అనుభవం ఆయన జీవితంలో ఒక వివాదాస్పద అధ్యాయాన్ని మిగిల్చింది. జయసూర్య తొలిసారి 1998లో ఎయిర్ శ్రీలంకలో గ్రౌండ్ హొస్టెస్‌గా పనిచేస్తున్న సుముద్ కరుణానాయకేను పెళ్లి చేసుకున్నారు. కానీ ఈ బంధం కొన్ని నెలల్లోనే తెగిపోయింది. తన క్రికెట్ కెరీర్‌కు ఈ పెళ్లి అడ్డంకిగా మారిందని, తన భార్య తనను వదిలేసిందని జయసూర్య అప్పట్లో మీడియాకు చెప్పాడు. ఈ విడాకుల వల్ల తాను చాలా ఇబ్బందులు పడ్డానని కూడా వెల్లడించాడు.

తొలి పెళ్లి విఫలమైన తర్వాత, జయసూర్య 2000లో సాంద్రా డిసిల్వా అనే ఫ్లైట్ అటెండెంట్‌ను రెండో వివాహం చేసుకున్నాడు. ఈ దంపతులకు ముగ్గురు పిల్లలు – సావింది, యాలిండి, రోనక్ జన్మించారు. కానీ ఈ బంధం కూడా ఎక్కువ కాలం నిలబడలేదు. 2012లో ఈ ఇద్దరు విడిపోయారు. ఆ సమయంలో జయసూర్యకు మరో మహిళతో అక్రమ సంబంధం ఉందని మీడియాలో వార్తలు వచ్చాయి. రెండో భార్యకు విడాకులు ఇచ్చిన తర్వాత, జయసూర్య నటి, మోడల్ అయిన మలికా సిరిసేనను సీక్రెట్ గా పెళ్లి చేసుకున్నాడు. 2012 ఫిబ్రవరిలో మౌంట్ లావినియాలోని ఓ బౌద్ధ ఆలయంలో వీరి వివాహం జరిగింది. కానీ ఈ బంధం కూడా ఎక్కువ కాలం నిలబడలేదు. జయసూర్యను వదిలేసి మలికా మరో వ్యాపారవేత్తను వివాహం చేసుకుంది. దీంతో జయసూర్య తీవ్ర ఆగ్రహానికి గురైనట్లు సమాచారం. 2017లో జయసూర్య, మలికాల ప్రైవేట్ వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఆ వీడియోను జయసూర్యనే లీక్ చేశాడని అప్పట్లో పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటన జయసూర్య ప్రతిష్టను తీవ్రంగా దెబ్బతీసింది.

వ్యక్తిగత జీవితం ఎలా ఉన్నా, జయసూర్య క్రికెట్ కెరీర్ మాత్రం అద్భుతంగా సాగింది. సనత్ జయసూర్య తన క్రికెట్ కెరీర్‌లో ఎన్నో రికార్డులు సృష్టించారు. 110 టెస్టుల్లో 6973 పరుగులు, 445 వన్డేల్లో 13430 పరుగులు చేశారు. వన్డేల్లో 28 సెంచరీలు చేసి, అంతర్జాతీయ క్రికెట్‌లో మొత్తం 440 వికెట్లు తీశారు. 2011లో క్రికెట్ నుంచి రిటైర్ అయ్యారు. అయితే, ఆయన వ్యక్తిగత జీవితంలో జరిగిన ఈ సంఘటనలు ఆయన లెజెండరీ కెరీర్‌పై ఒక మచ్చలా మిగిలిపోయాయి.



Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310